సేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శనివారం 28 డిసెంబర్ 2024 : పేజీలు 8

## పక్కా గృహాల సముదాయమును పరిశీలించిన సబ్ కలెక్టర్



రామాపురం మేజర్ న్యూస్: జనవరి మూడో తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నమయ్య జిల్లా పర్యటన భాగంగా పక్కా గృహాల నిర్మాణ లను సీఎం చంద్రబాబు నాయుడు కు చూపించడానికి మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీలో పూర్తయిన పక్కా గృహాల సముదాయాలను శుక్రవారం మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు కాలనీలో రోడ్ల నిర్మాణం తాగునీటి సరఫరా కరెంటు సక్రంగా ఉన్నవా లేదా అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట హౌసింగ్ పీడీ ఈ సాంబశివరావు డి ఇ సుబ్బరాయుడు ఏ ఈ ఏఎన్ఎం ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి కే నాగరాజు ఇంజనీరింగ్ అసిస్టెంట్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గాలివీడు ఎంపీడీవో పై హత్యాయత్నం

**హత్యాయత్నానికి పాల్పడిన మాజీ ఎంపీపీ జిల్లా సుదర్శన్ రెడ్డి**
**ఎంపీడీవో గొంతుపై కాలేసి తొక్కి పిడుగుద్దులు**
**బోరున విలపించిన ఎంపీడీవో జవహర్ బాబు.**
**ఎంపీడీవోను ఫోన్లో పరామర్శించిన మంత్రి, కలెక్టర్.**



గాలివీడు, మేజర్ న్యూస్ : స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఛాంబర్ లో విధి నిర్వహణలో ఉన్న ఎంపిడిఓ జవహర్ బాబుపై మాజీ ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డితో పాటు పలువురు వైకాపా నాయకులు విచక్షణా రహితంగా దాడి చేసి గాయపరచినట్లు ఎంపిడిఓ జవహర్ బాబు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎంపిడిఓ కథనం మేరకు మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో ఎంపీపీ ఛాంబర్ గది తాళాలు ఇవ్వమని సుదర్శన్ రెడ్డి అనుచరుడు వెంకట్రెడ్డి అటెండర్‌ను అడిగ్గా ఎంపీపీ వస్తే తాళాలు ఇస్తామని సమధన 3లో

## పేద ప్రజల ఆరోగ్య భద్రత మాది

### శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని శాసనమండలి సభ్యులు నివాసం నందు పులివెందుల నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేసిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సుమారు 10 మంది బాధితులకు సుమారు రూ.24, 15,531 లక్షల విలువచేసే చెక్కులను శాసన మండలి సభ్యులు రామ్ గోపాల్ రెడ్డి చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకు పూర్తి ఆరోగ్య భద్రత మా ప్రభుత్వానిదని, పేద ప్రజలు డబ్బులు లేక వైద్యానికి దూరం అవ్వకూడదని, అన్ని రకాల రోగాలను ఆరోగ్య శ్రీ లో ప్రభుత్వం పొందుపరిచిందని, దాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్సీ తెలిపారు. గత ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి తుంగలో తొక్కిందని, ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఒక్క చెక్కును కూడా పేద ప్రజలకు అందజేయలేదని ఎద్దేవజేశారు. పేద ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్న ప్రభుత్వము మాది అని అన్నారు. ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. పులివెందుల పట్టణం, ప్రశాంతి నగర్ కాలనీకి చెందిన బోగల మహేశ్వరరెడ్డి కుమారుడు హరి నందన్ రెడ్డికు రూ. 10,00,000, పెద్ద కొండప్ప కాలనీకి చెందిన మిట్ట వెంకటసుబ్బమ్మకు రూ.3,00,417, గుంత బజార్ కాలనీకి చెందిన షేక్ సికిందర్ కుమార్తె షేక్ హదియాకు రూ.99,144,రాగిమనిపల్లి వీధికి చెందిన తుమ్మల గంగా తేజస్ రెడ్డికు రూ.26,772,వేముల మండలం, నల్లచెరువు పల్లి గ్రామానికి చెందిన ఓబుల్ రెడ్డి వెంకటకృష్ణారెడ్డి కుమారుడు ఓబుల్ రెడ్డి యోగేశ్వర్ రెడ్డికు రూ.10,000, మేడి పెంట్ల గ్రామానికి చెందిన కానాల విజయ కుమారికు రూ..30,028చక్రాయపేట మండలం, మహాదేవపల్లి గ్రామానికి చెందిన గుండు బాల నరసింహులుకు 2లో

## రాష్ట్రాన్ని దోపిడీ చేసి దొంగ నాటకాలా?

**వైకాపా దొంగ నాటకాలను ప్రజలు నమ్మరు - రాజంపేటకు అన్యాయం చేసిన వారే రోడ్డు ఎక్కుతున్నారు**
**అభివృద్ధిని అడ్డుకోవడమే వైసీపీ ఎజెండా - తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**



రాజంపేట, మేజర్‌న్యూస్ : రాష్ట్రాన్ని అన్ని విధాల నాశనం చేసిన వైకాపా నాయకులు ప్రస్తుతం ప్రజా పరిపాలన చేస్తున్న కూటమి ప్రభుత్వంపై చేస్తున్న దొంగ నాటకాలను ప్రజలు ఎవ్వరు నమ్మరని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం నాడు పార్లమెంటు క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా నాయకుల విద్యుత్ చార్జీల పెంపు ధర్నాపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు అధికారంలో ఉండగా పది సార్లు విద్యుత్ ఛార్జింగ్ పెంచిన ఘనత వైకాపా దేనిని, పెంచిన విద్యుత్ చార్జీలను ఎలా తగ్గించాలో చూస్తున్న ప్రభుత్వం మాది అన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాల సర్వనాశనం చేసి,ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తూ వైకాపా నాయకులు చేస్తున్న నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని, ఒక్కసారి కూడా అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకపోగా,ప్రజల సమస్యలు పట్టించుకోని వైకాపా నాయకులు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పోలవరంలో నిర్లక్ష్యం చేసి,పరోక్ష విద్యుత్ లోటుకు ప్రత్యక్ష కారణం అయినా జగన్ రెడ్డి పై నిరసన వ్యక్తం చేయాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించొద్దని,టిడిపి ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మండల అధ్యక్షులు గన్నె సుబ్బనరసయ్య నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన 3లో

## విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా వైసీపీ కార్యకర్తలు భారీ ర్యాలీ..!



బద్వేల్, మేజర్‌న్యూస్: ప్రజలపై విద్యుత్ చార్జీల పెంపకం నిరసనగాబద్వేలు పట్టణంలోని నెల్లూరు రోడ్డులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి విద్యుత్ కార్యాలయం వరకు భారీ ర్యాలీనీ పట్టణంలో అనంతరం విద్యుత్ ఛార్జీలు పెంచకుండా ప్రజలపై అదనపు భారం పడకుండా చేయాలని కరెంట్ ఏ డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లాజిల్లాఅధ్యక్షులు పి రవీంద్రనాథరెడ్డి , ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికల్లో సూపర్ సిక్స్ 5లో

## నిరాడంబరమైన జీవితం కలిపిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

**వైసిపి కడప జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి**



బద్వేల్ టౌన్, మేజర్‌న్యూస్: బద్వేల్ పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు శుక్రవారం ఉదయం కడప జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణానికి సంతాపం ప్రకటించి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొప్ప ఆర్థిక వేతగా ఎదిగి కేంద్ర ప్రభుత్వంలో పివి నరసింహారావు ప్రధానమంత్రి హయాంలో కేంద్ర ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వహించి అనంతరం దేశ ప్రధానమంత్రిగా రెండుసార్లు బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి అకాల మరణానికి చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ. ఉన్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో,ఎమ్మెల్సీ డిసీ గోవింద్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, నియోజకవర్గ యువనాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి బద్వేల్ మున్సిపాలిటీ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి వైస్ చైర్మన్ వెంకట సాయి కృష్ణ బద్వేల్ నియోజకవర్గం సమన్వయకర్త రమణారెడ్డి మాజీ కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్ బంగారు సీనయ్య మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు వైసిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్య భద్రత మాది

(మొదటి పేజీ తరువాయి)

రూ. 1,09,401, దేరంగుల సావిత్రికి రూ. 20,000, వేంపల్లి మండలం, వేంపల్లి పట్టణానికి చెందిన పగిడిపల్లి ప్రశాంతికు రూ. 6,53,694,షేక్ ముల్లా జాఫర్ వలికు రూ.1,66,075 రూపాయలు వీరికి ఆర్థిక సహాయం మంజూరు కాగా లబ్ధిదారులకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చెక్కుల అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రికి శాసనమండలి సభ్యులు శ్రీరామ గోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఆర్థికవేత్తకు ఘన నివాళి

**పీసీసీ సభ్యులు అన్వర్**



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : భారత మాజీ ప్రధాని , దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ధీరశాలి, భారతదేశ మాజీ ఆర్థిక మంత్రి ,శ్రీ మన్మోహన్ సింగ్ మృతికి పోరుమామిల్ల పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పిసిసి సభ్యులు అన్వర్ సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ దేశ రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు అని,ఆర్థిక సంస్కరణలకు తీసుకువచ్చి దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన గొప్ప నాయకుడని, ప్రతి ప్రశ్నకు ఆయన మౌనంతోనే సమాధానమిచ్చే వారిని, భారతదేశ ఆర్థిక వ్యవస్థను ప్రగతి పథంలో నడిపించి,పది సంవత్సరాలు దేశ ప్రధానిగా చెరగని ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు అని ఆయనను కీర్తించారు. మన్మోహన్ సింగ్ మరణం యావత్ భారతావనికి తీరని లోటు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు ముజాహిద్, సలీం అభిమానులు గులాం గౌస్, చాంద్ భాష, పీరా, ఆజం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: డిల్లీ ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందారు. వేంపల్లె లో ఆయన చిత్ర పటానికి ఏపీసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసి రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ తులసిరెడ్డి మాట్లాడుతూ మాన్మోహన్ సింగ్ కారణజన్ముడు ,ఆర్థిక మాంత్రికుడు ,దేశోద్ధారకుడు అని కీర్తించారు. ప్రపంచ చరిత్రలోనే విశిష్టమైన విలక్షణమైన ,నాయకుడని కొనియాడారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా యుజిసి చైర్మన్ గా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా, ఆర్థిక మంత్రిగా ,ప్రధానమంత్రిగా ఆయన దేశానికి సేవలందించారన్నారు. పదవులు ఆయనకు అలంకారం కాదు ఆయనే పదవులకు అలంకారము అనే విధంగా కీర్తి తెచ్చారన్నారు. ఆయన మౌనమే ఆయన భూషణమని గొప్ప పరిపాలన అధ్యక్షుడని ఉపాధి హామీ చట్టం ,విద్యాహక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, గృహహింస నిరోధక చట్టం ఆధార్ కార్డులు ప్రవేశపెట్టడం ఇలాంటి అనేక చారిత్రాత్మకమైన చట్టాలు ఆయన పాలనలో వచ్చాయన్నారు. ఆయన ఆర్థిక మంత్రిగా వచ్చేనాటికి దేశం ఆర్థిక సంక్షోభంలో ఉందని విదేశీ మారక నిలువలు రెండు వారాలకు సరిపడే విధంగా కేవలం 100 కోట్ల డాలర్లు మాత్రమే ఉందేవని అటువంటి క్లిష్ట పరిస్థితులలో సరళీకరణ ప్రైవేటీకరణ ప్రపంచీకరణ సూత్రాలతో దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కించిన ఆర్థిక మాంత్రికుడని తులసి రెడ్డి స్లాంగించారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయం అనుసరణీయం మార్గదర్శకం స్ఫూర్తిదాయకమని తులసి రెడ్డి కొనియాడారు ఈ కార్యక్రమంలో జానకిరామ్, రామకృష్ణ, ఉత్తన్న, ఆరుషేర్ల సుబ్బరాయుడు, వేమయ్య ,నాగరాజు, మాస్, వెంకటేష్, ఐచర్ రమణ, వినయ్ కుమార్ తదితరులు శ్రద్ధాంజలి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘటించారు.

## వేంపల్లె అమ్మవారిశాలలో ధనుర్మాస పూజలు



వేంపల్లె మేజర్‌న్యూస్: పట్టణంలోని మెయిన్ బజార్లో వెలసిన 120 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకావరవేంశ్వరి దేవస్థానంలో ధనుర్మాసం 2వ శుక్రవారం పురస్కరించుకుని ఆలయం అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో మూల విరాట్ అమ్మవారిని శ్రీ మాధవేశ్వరి దేవిగా అలంకరించి,ఉత్సవ విగ్రహ అమ్మవారిని తులసి మాలలతో గోదాదేవిగా అలంకరించి దర్శనం కల్పించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవికి ఆల యంలో ఉదయం 5గంటలకు దశ హారతులు, మంత్రపుష్పం వేద మంత్రోచ్చ రణతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇలా ధనుర్మాసంలో ప్రతి శుక్రవారం ప్రత్యేక అలంకారం చేసి విశేష పూజలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.అలాగే వాసవి మాతను పల్లకిలో కూర్చోబెట్టి భుజాల మీద ఎత్తుకొని ఆలయంలో ప్రాకారోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. వేంపల్లె పట్టణ ఆర్యవైశ్య మహిళలు కుంకుమ పూజ, కుంకుమార్చన,లలితా సహస్ర నామాలు,వాసవి అష్టోత్తర నామావలి పారాయణం చేశారు.అనంతరం భక్తులకు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల హరికృష్ణ, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణ,ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం, ఆర్యవైశ్య మహిళా మండలి, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మండల సమావేశంలో నోరుమెదపని ప్రజాప్రతినిధులు

**గైర్హాజరైన సర్పంచులు**



చక్రాయపేట, మేజర్‌న్యూస్: ఎంపీడీఓ రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం లో ప్రజాప్రతినిధులు నోరు మెదప లేదు కనీసం తమ గ్రామ సమస్యలు గురించి గాని గ్రామాలకు కావాల్సిన మౌలిక వసతులు గురించి కానీ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళే ప్రయత్నం చేయలేదు.వచ్చితిమమ్మ పోతిమమ్మ అన్నట్లు అధికారులు తెచ్చిన అల్పాహారం తిని నీళ్లు తాగి వెళ్ళారు.మండలం లో చాల గ్రామాల్లో వర్షాల వల్ల వరి పంట నష్టం జరిగింది కొన్ని గ్రామాలకు త్రాగునీరు రోడ్డు వసతులు అసలే లేవు వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం కూడా చేయలేదు. సాధారణంగా మండల సమావేశం గ్రామాల్లో ఉండేటు వంటి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడం కోసం నిర్వహిస్తారు కానీ చక్రాయపేట లో ఆ పరిస్థితి కనిపించలేదు ఎది ఏమైనా పై స్థాయి అధికారులు వీటిని గుర్తించి మండల సమావేశం సక్రమంగా జరిగేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ మాధవి బాలకృష్ణ, ఎంపీటీసీలు, ఎర్రబొమ్మనపల్లె సర్పంచ్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ఎస్సీ కులానికి చెందిన జాబితాలో అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 30 లోపల తెలపండి..!



బద్వేల్ మేజర్ న్యూస్. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో మున్సిపాలిటీ పరిధిలో కులాలకు సంబంధించి ప్రభుత్వ సిబ్బందిసర్వే నిర్వహించడం జరిగింది అన్నారు.అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వము మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఎస్సీ కులానికి చెందిన జాబితాను బద్వేల్ పురపాలక సంఘం లోని అన్నీ సచివాలయ కార్యాలయములోని నోటీస్ బోర్డు నందు సర్వే చేసిన ఎస్సీ వర్గానికి చెందిన కుల ధ్రువీకరణ పత్రాలను ఏర్పాటు చేశామన్నరు. సచివాలయా లలో ఏర్పాటుచేసిన జాబితా నందు క్యాస్ట్ కు సంబందించిన ఏవైనా అభ్యంతరాలు వుంటే ఈ నెల 30 వ తేదీ లోపు సచివాలయం లోని అడ్మిన్ సెక్రటరీ కి గానీ లేదా రెవిన్యూ సెక్రటరీకి గానీ తెలపవలసినది ఆయన కోరారు. అనంత రం సచివాలయాలను తనిఖీ చేసి సచివాలయ సిబ్బందికి సూచనలు ఇస్తూ ఎస్సీ వర్గానికి చెందిన జాబితాను అర్థమయ్యే రీతిలో నోటీసు బోర్డు నందు ప్రదర్శించాలన్ని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ



తొండూరు,మేజర్‌న్యూస్ : తొండూరు, సింహాపురం మండల్లా లోని మల్లేల, రావులకొలను ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 7,9వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థినిలకు శుక్రవారం స్కాలర్ షిప్ కింద చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రగతి విద్యా జ్యోతి స్కాలర్ షిప్ కింద ప్రతిభ చూపిన ఎస్సీ, ఎస్టీకి చెందిన విద్యార్థినిలను ఎంపిక చేసి రూ.5వేల చొప్పున పంపిణీ చేశామన్నారు.

# గాలివీడు ఎంపీడీవో పై హత్యాయత్నం

(మొదటి పేజీ తరువాయి)





మిచ్చారన్నారు. అంతలోనే మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి పలువురు వైకాపా నాయకులు తన ఛాంబర్‌లోకి వచ్చి తలుపులు బిగించి దళితుడైన నీకు ఇంత అహంకారమా అంటూ దుర్భాషలాడుతూ కుర్చీలోంచి క్రిందకు తోసి గొంతు మీద కాలేసి తొక్కి ఇష్టానుసారంగా కర్రలతో, కుర్చీలతో, చెప్పులతో దాడిచేసి అత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. తనపై జరుగుతున్న దాడిని గమనించినకార్యాలయ సిబ్బంది,ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు తలుపులు బద్దలు కొట్టి దాడి చేస్తున్న వారిని అడ్డుకోవడంతో తాను ప్రాణాలతో బయటపడ్డానన్నారు.తన డ్రైవర్, కార్యాలయం సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్లను సైతం మాజీ ఎంపీపీ,వైకాపా నాయకులు దాడి చేసి గాయపరచారన్నారు.అనంతరం లక్కిరెడ్డిపల్లి సీ.ఐ కొండారెడ్డి,ఎస్సై రామకృష్ణలు మాజీ ఎంపీపీ,వైకాపా నాయకులను బలవంతంగా కార్యాలయం నుంచి బయటకు పంపి పోలీసు వాహనాల్లో తీసుకెళ్లడంతో సమస్య సద్దుమణిగింది.ఘటన తెలిసిన వెంటనే భారీగా వైకాపా,టీడీపీ శ్రేణులు ఎంపీపీ కార్యాలయంలోకి రావడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది.స్థానిక ప్రభుత్వ వైద్యులు ఎంపిడిఓను పరీక్షించి ఎంపిడిఓ ఆరోగ్యం నిలకడగా లేదని మెరుగైన వైద్య పరీక్షల నిమిత్తం 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,జిల్లా కలెక్టర్ శ్రీధర్ లు ఎంపిడిఓను చారవాణికిలో పరామర్శించారు.శాంతిభద్రతలను అదుపులోకి తేవడానికి పోలీస్ ప్రత్యేక దళాలను రంగంలోకి దింపి సమూహాలను చెదరగొట్టారు.

# ఈ ప్రాంత ప్రజల సమస్యలు పట్టవా?

### సుమారు 100 పై నివాస కుటుంబాలు - ఇండ్ల మధ్య చేరిన వరద నీరు
### దుర్వాసన, విషపురుగుల మధ్య నివాసం - నీలిపల్లి గ్రామ ప్రజల ఆవేదన

నందలూరు, మేజర్‌న్యూస్: నందలూరు మండలం లోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోగల నీలిపల్లి గ్రామం నందు ఉన్న చెరువు నీటి కాలువలను ఆక్రమించడంతో చెయ్యేరు నుండి వచ్చే వరద నీరు ఇళ్ల మధ్యలోనే ఆగిపోవడం జరిగింది. దీని ద్వారా అక్కడ నివసిస్తున్న ప్రజలు గందరగోళానికి గురిఅవుతున్నారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవలసిన అధికారులు నాయకులు నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉండడం గమనార్హం. ఇళ్ల మధ్యన నిలిచిన నీరు కుళ్ళి దుర్వాసన మరియు దోమల బెడదతో అక్కడ సుమారు 100 పైగా కుటుంబాలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు అధికారులకు మెర్ర పెట్టుకున్న ఫలితం లేకపోయింది అని స్థానికులు అంటున్నారు. గతం కూడా ఇలాగే వచ్చిన వర్షాలకు ఈ ప్రాంతం మునిగి పోవడం తో అప్పటి సబ్ కలెక్టర్ కేతన్ ఖార్గ ఇక్కడ పర్యటించి కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చెప్పటిన్న వాటిని తొలగించమని ఆదేశాలు జారీ చేసినప్పటికి స్థానిక అధికారులు నాయకుల దెబ్బకి ఆదేశాలను బేఖాతరు చేయడం ఆశ్చర్యం కలగజేస్తుందని అంటున్నారు. చెరువు కు ఎప్పుడు నీళ్లు వదిలిన ఇదే తంతు గా తయారైంది. పంచాయతీ అధికారుల ఇండ్ల నిర్మాణం కోసం వచ్చిన అనుమతులు మంజూరు చేసిన తర్వాత వారు ఎలా నిర్మాణాలు చెప్పడుతున్నారో ఒక సరైన వచ్చి పరిశీలన చేస్తే ఇటువంటి కబ్జాల జరిగే ఆస్కారం ఉండదని ఆ ప్రాంత ప్రజలు తెలిపారు. నాయకులు ఎలక్షన్లు వచ్చినప్పుడు ప్రజలకు ఏమి సాయం కావాలన్నా చేస్తామంటూ వచ్చి ఓట్లు వేసుకుని గెలిచిన తర్వాత వెనుతిరిగి కూడా చూడలేనీ



పరిస్థితిలో ఉన్నారు అని ఈ ప్రాంతం ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ప్రభుత్వాలు నాయకులు మారుతున్నారే గాని మా ప్రాంత తలరాతలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణ దారులకు నాయకులు, అధికారులు చేయూత నిస్తున్నారని, మేము కార్యాలయాల చుట్టూ నాయకుల చుట్టూ ఎన్ని ప్రదర్శనలు చేసినా నిరాశ ఎదురవుతుంది అని వాపోయారు. మండలంలో ఇరిగేషన్ శాఖ ఉందా మన సందేహం కలుగుతుంది. పంట కాలువలను , చెరువు కాలువలను ఇష్టారాజ్యంగా ఆక్రమించి వాటిపై నిర్మాణాలు చేపడుతుంటే వారిపై చర్యలు తీసుకుని వారు లేకపోవడం అధికారు లు మొత్తం నిద్రలో ఉన్నట్లు అనిపిస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేచి చూడాలి ఈ ప్రాంత ప్రజలకు అధికారులు నాయకులు చేయూతను అందిస్తారో లేక మురుగ నీటిలో వదిలేస్తారో...?

# జాబ్ మేళాలో అవకాశాన్ని యువత సద్వినియో చేసుకోవాలి

రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, డీఆర్డీఏ సీడాప్ సంస్థల ఆధ్వర్యంలో రైల్వేకోడూరు గిరిజమ్మ వీధిలోని గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ కార్యాలయం నందు ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారధి జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లేస్మెంట్ ఆఫీసర్ బి. పెంచలయ్య మాట్లాడుతూ జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు చూపిస్తున్నామని ఇక్కడ నిరుద్యోగులకు ఆసక్తి ఉన్న ఉద్యోగ వివరాలు అందిస్తే సదరు కంపెనీలతో మాట్లాడి ఉద్యోగ అవకాశాలు వచ్చే విదంగా ప్రయత్నిస్తామన్నారు. ప్రతినెలా రైల్వే కోడూరు లో జాబ్ మేళా నిర్వహిస్తున్న గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారధిని అభినందించారు. నిరుద్యోగ యువత వారి వివరాలను డాక్టర్ గిరిజమ్మ వీధిలోని గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ కార్యాలయంలో నమోదు చేసుకుంటే ఉద్యోగ అవకాశాలు తెలుపుతామని ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారధి తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రైల్వే కోడూరు కో ఆర్డినేటర్ సునీల్ కుమార్ నిరుద్యోగ యువత డేటా ఆన్లైన్ చేశారు. జాబ్




మేళా లో 13 మందిని ఎంపిక చేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ఇన్సూరెన్స్ డివిజనల్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి, క్రెడిట్ యాక్సెస్ కంపెనీ జోనల్ మేనేజర్ వెంకటేశ్వర్లు సీడాప్, గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ కో ఆర్డినేటర్లు ప్రసాద్, లోకేష్ నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని దోపిడీ చేసి దొంగ నాటకాలా?

(మొదటి పేజీ తరువాయి)

కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్.సతీష్ రాజు,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి సింగన పరుశురాం నాయుడు, హత్యరాల మాజీ చైర్మన్ శంకర్రాజు,తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు వాణి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ విద్యుత్ పై ధర్నా అంటే ప్రజలు నవ్వుకుంటున్నారు

### బీసీ సెల్, రాష్ట్ర అధికార ప్రతినిధి, గుత్తికొండ త్యాగరాజు



మొలకలచెరువు,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం చౌడసముద్రంలో బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల అరాచక పాలనతో విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేశాడు.జగన్ అక్రమ విద్యుత్ కొనుగోలు, ఏపీ జెన్కోలలో విద్యుత్ ఉత్పత్తి తగ్గుదల, కరెంటు కోతలు, ట్రాన్స్ఫార్మర్లు, స్మార్ట్ మీటర్లలో అవినీతి, అధిక చార్జీలతో బాధడే బాధుడు, 9సార్లు కరెంటు చార్జీలు పెంచి ప్రజలు నడ్డి విరిసిన జగన్ విద్యుత్ పై కొత్త నాటకంతో దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఆరు నెలల్లోనే విద్యుత్ పై ధర్నాకు పిలుపు ఇవ్వడంపై జనం నవ్వుకుంటారని ఎద్దేవా చేశాడు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు మహీర చాన్ బాషా, అగ్రహారం మస్తాన్, శేఖర్ నాయుడు, రవి నాయుడు, బుర్ర రమణ, ప్రభాకర, శంకర, బాషా, వేణుగోపాల్, శామీర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజయ్య మృతికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్: రైల్వే కోడూరు పట్టణం అంబేద్కర్ నగర్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ సింగనమాల రాజయ్య నిన్నటి రోజున ఆకస్మాత్తుగా మృతి చెందగా ఈరోజు ఉదయం వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వైయస్సార్‌సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ,వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి మొదలగువారు నివాళులర్పించారు.



# హెడ్ కానిస్టేబుల్ రాజయ్య మృతికినివాళులర్పించిన ముక్కా వరలక్ష్మి

రైల్వేకోడూరు ,మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్ వాస్తవ్యులైన హెడ్ కానిస్టేబుల్ సింగమాల రాజయ్య (రాజేష్ ) అకస్మాత్తుగా మరణించగా వారి పార్థవదేహానికి పూలమాల వేసి వారికి ఘన నివాళి అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన ముక్కా వరలక్ష్మి అంతేకాకుండా ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# వైసిపి నాయకుడు సుదర్శన్‌రెడ్డిపై రౌడీషీట్ ఓపెన్ చేయాలి

## ప్రజా సంఘాల డిమాండ్



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుపై దాడి చేసిన గాలివీడు మాజీ జడ్పిటిసి వైసీపీ నాయకుడు సుదర్శన్ రెడ్డి పై రౌడీషీట్ ఓపెన్ చేసి ఎస్సీ ఎస్టీ అత్యాచారల నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని అన్నమయ్య జిల్లా ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో విలేకరుల సమావేశంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈశ్వర్, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డయ్య, ప్రధాన కార్యదర్శి రవిశంకర్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు, భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లం తాతయ్య, సిపిఐ రాయచోటి కార్యదర్శి శ్రీనివాసులు, రైతు సంఘం నాయకుడు రంగారెడ్డి, పౌర హక్కుల నాయకుడు వంగిమల రమణ, వడ్డెర విద్యావంతుల వేదిక ప్రధాన కార్యదర్శి మారుతి శంకర్, ఉపాధ్యాయ సంఘాలు ఎన్జీవో నాయకులు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ సుదర్శన్ రెడ్డి తల్లి ఎంపీపీ అయినప్పటికీ సుదర్శన్ రెడ్డి ఎంపీడీవో ఆఫీసులో పెత్తనం చెలాయిస్తూ తాను చెప్పినట్టు అధికారులు వినాలని తాను చెప్పినట్టే తన అనుచరులకు మాత్రమే పనులు చేసి పెట్టాలని ఎంపీడీవో పై పెత్తనం చాలా ఇస్తున్నాడని ఆరోపించారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలని రాయచోటిలో జరిగిన ప్రదర్శన అనంతరం సుదర్శన్ రెడ్డి తన అనుచరులను వెంటబెట్టుకుని ఎంపీపీ సభా భవనంలో మందు విందు చేసుకోవడానికి ఎంపీడీవో జోహార్ బాబును తాళాలు అడిగాడని అందుకు ఆయన తిరస్కరించినందుకు దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. సుదర్శన్ రెడ్డి ఎంపీపీ సభా భవనంలో ఉండడానికి ఏ విధమైన అర్హత లేదని అలాంటి వ్యక్తి దాడి చేయడం అన్యాయమన్నారు. సుదర్శన్‌రెడ్డి న్యాయవాది అయినప్పటికీ ఆయనకు అలాంటి లక్షణాలు ఏమీ లేవని రౌడీలాగా ప్రవర్తి స్తున్నాడని వారన్నారు. గాలివీడు మండలం బోడి రెడ్డిగారిపల్లిలో ఒక కళాకా రుడి హత్య జరిగిన విషయంలో కూడా సుదర్శన్‌రెడ్డి అనుచరుల పాత్ర ఉంద ని వారిని తప్పించడానికి సుదర్శన్‌రెడ్డి తీవ్రంగా ప్రయత్నం చేశాడని వారి ఆరోపించారు. గత ప్రభుత్వం ఇతనికి ఎలాంటి అర్హత లేకపోయినప్పటికీ డైరె క్టర్ ప్రాసిక్యూషన్ పదవి ఇచ్చి కోర్టులో అభాష్ పాలయ్యాడని ఇలాంటి వ్యక్తులు సమాజంలో ఉండే అర్హత లేదని శాశ్వతంగా జైల్లోఉండాలని డిమాండ్ చేశారు. సుదర్శన్ రెడ్డి పై రౌడీషీట్ ఓపెన్ చేసి తక్షణం జైల్లో ఉంచాలని డిమాండ్ చేశారు.

# కొట్లపల్లి రెవెన్యూ సదస్సుకు 16 భూ సమస్యలు



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి సచివాలయంలో జరిగిన కొట్లపల్లి రెవెన్యూ సదస్సుకు 16 భూ సమస్యలు వచ్చినట్లు తాసిల్దారు హరిప్రసాద్ తెలిపారు. ఈ సదస్సులో రైతులు భూముల రెవెన్యూ రికార్డుల సవరణ, మానవుల ప్రాంతాలలోని తమ భూములకు రహదారి కల్పించాలని, రైతులు తమ జాయింట్ ఎల్‌పిఎంలను విడగొట్టి ఐబి మంజూరు చేయాలని, ఇంకా పలు భూసమస్యలపై రైతులు ఫిర్యాదు చేశారు. రైతులిచ్చిన భూ సమస్యల పై తాసిల్దార్ హరిప్రసాద్ వెంటనే స్పందించి ప్రతి సమస్యను కూలంకషంగా విచారణ చేసి త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిటి రవీంద్ర, ఆర్‌ఐ ముద్దుకృష్ణ, సర్వేయర్ నరేంద్ర, దేవాదాయశాఖ రికార్డ్ అసిస్టెంట్ కొండకిట్ట, ఫారెస్ట్ అధికారి రామరాజు, వీఆర్వో భాష, వీఆర్‌ఏలు, రైతులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి ప్రతీక రోడ్ల భవనాలశాఖ అధికారులు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి మండలంలో రోడ్ల భవనాల శాఖ అధికారులు సమస్యలు ఉన్నప్పటికీ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతున్నారు ఎంత ప్రమాదకరమైన సమస్యలు అయినప్పటికీ కూడా ఏదైనా ప్రమాదం జరిగితే కానీ వారు చర్యలు ఉండడం లేదు ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు ప్రజలు కట్టే పన్నుల నుంచి ఇస్తున్నారని నగ్నసత్యం అధికారులు తెలుసుకోవాలి వారు విధి నిర్వహణ పట్ల సమర్థవంతంగా పనిచేసే ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేందుకు కృషి చేయాలి అది వారి బాధ్యత రోడ్ల భవనాల శాఖ అధికారులు మాత్రం నవ్విపోదురుగా నాకేంటి అన్న రీతిలో వ్యవహరిస్తారే తప్ప సమస్యలు పరిష్కారానికి శ్రద్ధ చూపరు చిట్వేలి పట్టణంలో వైయస్సార్ విగ్రహం దగ్గర సర్కిల్లో రోడ్డు గుంతలు ఏర్పడిన ప్రమాదాలు జరిగిన ప్రయాణికులు ఇబ్బంది పడిన చర్యలు తీసుకోరు అలాగే పాత చర్చికి ఎదురుగా రోడ్ల భవనాల శాఖ రోడ్డు పక్కనే ఎండి పోయిన భారీ వృక్షం ప్రమాదాన్ని తలపిస్తూ ఉంటే ఆ వృక్షం ఏ క్షణంలో పడుతుందో అని చుట్టుపక్కల ప్రజలు భయాందోళనలో ఉన్నా కూడా వృక్షం పడని తర్వాత చూద్దాం అన్న రీతిలో ఉంటారే తప్ప చర్యలు తీసుకోవడం లేదు ఫారెస్ట్ చెక్ పోస్ట్ ఆనంపల్లి దగ్గర స్పీడ్ బ్రేకర్లు వేసి మార్కింగ్ వదిలేయడం వలన రాపూర్ నుంచి వచ్చే ప్రయాణికులు అక్కడ స్పీడ్ బ్రేకర్ ఉంది అని తెలియక అనేక ప్రమాదాల జరిగినాయి వార్తలు పత్రికల్లో వస్తున్నప్పటికీ కూడా చర్యలు తీసుకోకపోవడం ఏంటి అని ప్రజలు తీవ్ర ఆగ్రహ వేషాలు వ్యక్తం చేస్తున్నారు.

# ఎంపీడీవోపై దాడి చేసిన వారిని శిక్షించాలి

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: విధి నిర్వహణలో ఉన్న గాలివీడు ఎంపీడీవో పై వైసీపీ నాయకులు దాడి చేయడం మంచిది కాదని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం గాలివీడు మండలం, ఎంపీడీవోపై కొంత మంది వైసీపీ నాయకులు దాడికి పాల్పడ్డారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోకుండా ప్రభుత్వ అధికారులపై దాడి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. గతంలో ప్రభుత్వ అధికారులపై దాడులు చేయడం వల్ల అధికారులు ప్రజలు వైసీపీకి మంచి గుణపాఠం చెప్పారన్నారు. గతంలో వైసిపి వారు చేసే అరాచకాలు అక్రమాలకు ప్రభుత్వ అధికారులు భయాందోళనకు గురి అయ్యేవారని దీంతో వైసీపీని నామరూపాలు లేకుండా తుడిచి వేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తన పార్టీకి జరిగిన ఘోర పరాజయాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులపై దాడులను పూర్తిగా మానుకోవాలన్నారు. ఎంపీడీవో పై దాడి చేసిన వారిని వెంటనే గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

# తాత్కాలిక రోడ్డు తెగిపోయిన వైనం, నిలిచిన రాకపోకలు



రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలో బ్రిడ్జి నిర్మాణంలో ఉన్నందున రెడ్డి వారిపల్లికి మార్గానికి అడ్డంగా తాత్కాలికంగా రోడ్డు వేసారు. తాత్కాలిక వేసిన రహదారి శుక్రవారం తెగి కొట్టుకు పోయింది. రెండు రోజులుగా కురిసిన వర్షాలకు భారీగా వరదలు రావడంతో చిధ్రమై రహదారి కొట్టుకుపోయిందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం కురిసిన భారీ వర్షాలకు ఈ రహదారి కొట్టుకుపోవడం ఇది రెండవసారి అని గ్రామస్తులు చెబుతున్నారు. మరో పక్క బ్రిడ్జి నిర్మాణం వేగవంతంగా జరిగింటే ప్రజలకు అటు రాకపోకలకు అవాంతరాలు కలగకుండా ఉండేదని స్థానిక వాదన. ఏది ఏమైనప్పటికీ రెడ్డి వారి పల్లి గ్రామస్తులు చాలా ఇక్కట్లకు ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# మైకేఫ్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ముక్కా వరలక్ష్మి



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్‌ఎస్ రోడ్ నందు సియ్యావరం కమ్మపల్లి మద్దిన కిరణ్ వర్ధన్ నాయుడు ఆహ్వానం మేరకు ఈరోజు మై కేఫ్ ఫ్యామిలీ రెస్టారెంట్ నూతన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ముక్కా వరలక్ష్మిని సన్మానించడం జరిగినది ఆమెతోపాటు ఎన్డీఏ కూటమి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు అనంతరం ముక్కావరలక్ష్మి మాట్లాడుతూ కోడూరు పట్టణంలోని ఆర్‌ఎస్ రోడ్ నందు నూతన హంగులతో మైకేఫ్ అండ్ రెస్టారెంట్ ను ప్రారంభించడం ఎంతో శుభపరిణామమన్నారు, రెస్టారెంట్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# చిట్వేలి రాపూరు ఘాట్ రోడ్‌లో ప్రమాదం

## ఒకరి పరిస్థితి విషమం



చిట్వేలి మేజర్‌న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు వ్యక్తిగత పనుల నిమిత్తం నెల్లూరు కి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో రాపూరు ఘాటు చిట్వేలి సైడ్ క్రింది భాగాన ద్విచక్ర వాహనంలో వస్తున్న వారికి ఎదురుగా ఓ జంతువు రావడంతో జంతువును ఢీ కొట్టడం తక్షణమే 108 వాహనంలో చిట్వేలి ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారుద్విచక్ర వాహనంలో చిట్వేలి ప్రాంతానికి చెందిన చిట్వేలికి చెందిన జయరామయ్య మనోహర్లు ఉన్నట్లు సమాచారము జయరామయ్య పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో తక్షణం మే జయరామయ్యను మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు తరలించడం జరిగింది మనోహర్ పరిస్థితి చిన్న చిన్న గాయాలు కావడంతో చిట్వేలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయనకు చికిత్స చేశారు ఈ సంఘటనతో ఒక్కసారిగా చిట్వేలి ప్రాంతంలో ప్రజలు ఉలిక్కిపడ్డారు తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి

## విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా వైసీపీ కార్యకర్తలు భారీ ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

పేరుతో ప్రజలను మభ్యపెట్టారని, అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా హామీలు అమలు చేయడంలో కూడా ప్రభుత్వం దూరమైందని మండిపడ్డారు. గత ఎన్నికలకు ముందు కరెంట్ చార్జీలను పెంచను.. తగ్గిస్తానని చెప్పిన చంద్రబాబు.. ఆరు నెలల్లోనే ఏకంగా రూ.15,485 కోట్ల భారాన్ని మోపారన్నారు. చంద్రబాబు పాలన.. చంద్రబాదుడు పాలనగా మారిందని విమర్శించారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయని, ఆదాయ మార్గాలు కూడా లేకపోవడంతో ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పెంచిన కరెంట్ చార్జీలు ప్రజలపై పెనుభారంగా మారుతున్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు చెప్పిన 'బాబు ష్యూరిటీ–భవిష్యత్ గ్యారంటీ' ఏమో గానీ ఇప్పుడు 'బాబు ష్యూరిటీ.. బాదుడు గ్యారంటీ'గా మారిపోయిందని ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు సంపద సృష్టిస్తానని చంద్రబాబు చెప్పారని, దానర్థం పేదలపై రూ.15 వేల కోట్ల కరెంట్ చార్జీల భారం మోపడమాఅని ప్రశ్నించారు. పెంచిన చార్జీలను ఉపసంహరిం చుకోవాలి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తక్షణం కరెంట్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని కడప జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యుత్ వినియోగదారులపై మోపిన రూ.15,485.36 కోట్ల ట్రూ అప్ చార్జీల భారాన్ని వెంటనే ఉపసంహరించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఒక వైపు అధిక ధరలతో మరో వైపు ఆదాయాలు తగ్గిపోయి సతమతమవుతున్న ప్రజలపై విద్యుత్ చార్జీల భారం వేయడాన్ని ఖండిస్తున్నాం. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కరెంట్ చార్జీలు భారీగా పెంచడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. వేలాది రూపాయలు కరెంటు బిల్లులు కట్టలేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కరెంటు చార్జీలు తగ్గిస్తామని ట్రూ అప్ చార్జీలు ఎత్తివేస్తామని.. అవసరమైతే వినియోగదారులే కరెంటు ఉత్పత్తి చేసుకుని అమ్ముకునేలా చేస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు, కూటమి పార్టీల నేతలు హామీలు ఇచ్చారు. కానీ, అధికారంలోకి రాగానే కరెంటు చార్జీలు భారీగా పెంచి పేదల నడ్డి విరిచే నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కరెంటు చార్జీలకు సంబంధించి ఇప్పటికే రూ.6 వేల కోట్ల బాదుడు మొదలైంది. మరో 9,412.50 కోట్ల భారం వచ్చే జనవరి నెల నుంచి వినియోగదారులపై మోపేందుకు సిద్ధమవుతున్నారు. మొత్తం రూ.15,485.36 కోట్ల చార్జీల బాదుడు అత్యంత దారుణం మన్నారు. పెరిగిన విద్యుత్ చార్జీల భారం ఆయా వర్గాలపై పడుతోంది. ఈ ఏడాది అక్టోబర్లో వచ్చిన కరెంటు బిల్లులకు, నవంబర్, డిసెంబర్లో వచ్చిన కరెంటు బిల్లుల్లో బాదుడు




కనిపించడంతో ప్రజలు భీతిల్లుతున్నారు. రూ. వందల్లో వచ్చే కరెంటు బిల్లులు రూ.వేలకు చేరుకుంటోంది.. అంత మొత్తంలో బిల్లులు కట్టుకోలేక నరకం చూస్తున్నారు. ప్రతి నెలా దాదాపు రూ.600 కరెంటు బిల్లు వచ్చే సాధారణ కుటుంబానికి కూడా కనీసంగా రూ.200కు పైగా అదనంగా బిల్లు వస్తూ దాదాపు రూ.800కు పైగా కట్టాల్సి వస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు కరెంటు బిల్లులంటేనే భయపడిపోతున్నారు. దాదాపు 35 శాతానికి పైగా అదనపు భారం పడుతుండడంతో వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు 200 యూనిట్లలోపు కరెంటు వాడుకున్నందుకు గతంలో బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉండేది కాదు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వ పాలనలో పరిస్థితి మారిపోయింది. 200 యూనిట్లలోపు వాడుకున్నా సరే.. వేలాది రూపాయలు బిల్లులు చెల్లించాలంటూ నోటీసులు ఇస్తున్నారు. బిల్లులు కట్టని వారి ఇళ్లకు వెళ్లి కరెంటు మీటర్లు తొలగిస్తున్నారు. దళిత కాలనీల్లో, వారి జీవితాల్లో చీకట్లు నింపుతున్నారు. చాలీ చాలని జీతాలతో, కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న దళితులపై చార్జీల పిడుగు పడేలా ప్రభుత్వ చర్యలున్నాయి. తక్షణమే ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత కరెంటును పునరుద్ధరించాలి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఏడు మండలాలు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, నియోజకవర్గ యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి, నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి గారు, మాజీ కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మాజీ సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పులి సునీల్ కుమార్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల బాదుడుపై వైయస్ఆర్ సీపీ పోరుబాట

### విద్యుత్ శాఖ డిఈకి వినతి పత్రాన్ని అందించిన ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ : విద్యుత్ చార్జీల పెంపుపై నిరసనగా పులివెందుల పాత పార్టీ ఆఫీస్ నుంచి విద్యుత్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లి విద్యుత్ ఛార్జీలు పెంచకుండా ప్రజలపై భారం పడకుండా చేయాలని కరెంట్ డి ఈ కి పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాజీ ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్ కౌన్సిలర్ కోడి రమణ కో ఆప్షన్ చంద్రమౌళి, మరియు పులివెందుల నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కరెంట్ చార్జీలు పెంచను.. ఇంకా తగ్గిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన. 6 నెలల్లోనే ప్రజలపై, రూ.15,485.36 కోట్లు భారం మోపి దగాచేస్తున్న కూటమి సర్కార్ పై నిరసన గళం తెలియజేస్తూ ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా చార్జీల పెంపును నిలిపేయాలని మరియు ఎస్సీ,ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొనసాగించాలని ప్రభుత్వానికి చేస్తున్నామని, ఈ ప్రభుత్వం మీద ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని, సూపర్ సిక్స్ హామీల పేరిట ప్రచారం చేసుకొని గద్దె నెక్కి హామీలను మరచి, సంక్షేమాన్ని, సంక్షేమ పథకాలను గాలికొదిలేసి సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని సంస్థ ఆర్గనైజర్స్ కోన ఈశ్వర్ రెడ్డి మరియు సందడి అమర్నాథరెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ ఆదివారం నాడు చింతకొమ్మదిన్నె జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఉదయం 9 నుండి మధ్యాహ్నం1గంట వరకు కడప నగరంలోని హొలిస్టిక్ హాస్పిటల్ డాక్టర్లు కార్డియాలజిస్ట్ డాక్టర్ నవీన్ అహ్మద్, స్త్రీ సంబంధిత వ్యాధి నిపుణురాలు డాక్టర్ షామిలి రెడ్డి పాల్గొంటున్నారని ఈ కార్యక్రమంలో ఉచితంగా ఈసీజి,2డి ఎకో,షుగర్ చెకప్ మరియు మందులు ఇస్తున్నామని తెలియజేశారు, కావున చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఈ మెగా వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని వారు కోరారు.

## మహా ప్రసాదం వినియోగం తో ముగిసిన ఆరాధన మహోత్సవాలు




బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : జగన్మాత శక్తి స్వరూపిణి శ్రీ ఈశ్వరి మహాదేవి అమ్మవారి ఆరాధన గురుపూజ మహోత్సవములు మహా నైవేద్య వినియోగంతో ముగిశాయి మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర శివకుమార్ స్వాముల వారి ఆధ్వర్యంలో ఆరు రోజులు పాటు సాగిన ఆరాధన గురుపూజ మహోత్సవాలు అత్యంత వైభవంగా కళాపేతంగా భక్తుల బత్తుల కోలాహలం మధ్య అత్యంత వైభవోపేతంగా ముగిశాయి చివరి రోజైన మహా నైవేద్య వినియోగం రోజు ప్రాతః కాల సమయమున సుప్రభాత సేవలు, మహా ప్రసాద వినియోగం మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలతో మహోత్సవాలు ముగిశాయి అమ్మవారి ఆరాధన మహోత్సవాలకు తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో జగన్మోహన్ రెడ్డి ఆలయ అధికారులు సంపత్ కుమార్ దగ్గరుండి భక్తుల సౌకర్యార్థం తగిన వసతులను ఏర్పాట్లు చేశారు స్థానిక ఎస్సై తమ సిబ్బందితో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైనటువంటి బందోబస్తుని ఏర్పాటు చేశారు.

## పేదలపై విద్యుత్ భారం తగ్గించాలి పోరుబాటలో నరేన్ రెడ్డి




కమలాపురం, మేజర్‌న్యూస్ : పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించి పేదలపై భారం లేకుండా చేయాలంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ నరేన్ రామాంజనేయరెడ్డి అన్నారు. ఈరోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు కమలాపురంలో నిర్వహించిన పోరుబాట నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఐదు సంవత్సరాల పాటు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని దాలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే పేద ప్రజలపై అధిక భారాన్ని మోపే విధంగా కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచిందన్నారు. దీంతో పేద ప్రజలపై లక్షల కోట్ల రూపాయలు భారం పడుతుందన్నారు. పెంచిన చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అంటూ ప్రజల మభ్యపెట్టిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు. అనంతరం స్థానిక వైసీపీ కార్యాలయం నుండి విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఏ ర్యాలీ కి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తరలివచారు. అనంతరం విద్యుత్ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కన్వీనర్లతో కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల కన్వీనర్లు, జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీ లు. ఎంపీటీసీ లు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

## రెడ్ల సమస్యలను మాజీ సీఎం వైయస్ జగన్‌కు వివరించిన ఆర్సిడిఎస్ అధ్యక్షుడు సురేంద్ర



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్న మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడినిరెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాజీ సీఎం వైయస్ జగన్‌కు రెడ్డి సమస్యల గురించి సవివరంగా తెలపడంతోపాటు రెడ్లపై పెడుతున్న తప్పుడు కేసుల గురించి, రెడ్లు వైఎస్ఆర్ సీపీకి చేస్తున్న సేవలు గురించి, పేదల రెడ్ల స్థితిగతుల గురించి తెలియజేశారు. అలాగే ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని కూడా కలిశారు. ఈ సందర్భంగా ఆర్సిడిఎస్ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఈసారి రెడ్లంతా కలిసి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకుంటామని, రెడ్ల మనకు సపోర్టుగా ఉంటారన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

### తహసీల్దార్ సరస్వతి



చెన్నూరు, మేజర్‌న్యూస్ : రైతులకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సరస్వతి అన్నారు. మండలంలోని నజీర్ బేగ్ పల్లిలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గ్రామాల్లో పరిష్కారం కానీ భూ సమస్యలను రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని తెలిపారు.రైతుల భూ సమస్యలను అర్జీల రూపంలో అందజేస్తే వాటిని పరిశీలించి భూ సమస్యలకు పరిష్కారం చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకట రమణ,మండల సర్వేయర్ సోమశేఖర్,స్థానిక టీడీపీ నాయకులు ముండ్ల శ్రీనివాసులు రెడ్డి,వీఆర్వోలు, పలువురు రెవెన్యూ సిబ్బంది,సర్వేయర్లు పాల్గొన్నారు.

## యసి కులగణనపై సోషల్ ఆడిట్ తక్షణమే ఉపసంహరించుకోవాలి: సమసమాజ సమితి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ : ప్రభుత్వం చేపడుతున్న సోషల్ ఆడిట్ తక్షణమే ఉపసంహరించుకోవాలి అని సమసమాజ సమితి అధ్యక్షుడు పాలాజి వెంకటస్వామి శుక్రవారం జమ్మలమడుగు ఆర్డీవో కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వద్ద యస్సీ కులగణన తప్పులు తడకంగా ఉందన్నారు. ఆ డేటాకు ఎలాంటి ప్రామాణికత లేదన్నారు. దీన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం కలగణనపై కొత్తగా సర్వే చేయించాలన్నారు.కులగణనకు సంబంధించిన యస్సీ జనాభా వివరాలు ప్రభుత్వం ఆ ప్రాంతంలో ఉన్న గ్రామ, మరియు వార్డు సచివాలయంలో ప్రదర్శించమని ఆదేశించినప్పటికి సిబ్బందికి నిర్లక్ష్యం వహించున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం గడువు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అవిశ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన విద్యుత్ చార్జీలపై వైస్సార్సీపీ పోరుబాట



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : యర్రగుంట్ల పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుంచి పోరుబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వైఎస్ఆర్సిపి నాయకులు విద్యుత్ చార్జీల పెంపు పై నిరసన చేస్తూ బైకు ర్యాలీ నిర్వహించారు. వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయము నుంచి బైక్ ర్యాలీగా వేంపల్లి రోడ్డులో ఉన్న విద్యుత్ శాఖ కార్యాలయం వరకు వెళ్లారు. అక్కడ విద్యుత్ శాఖ ఏడి కిరణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతు విద్యుత్ చార్జీలు పెంచబోమని ఎన్నికల్లో హామీలు ఇచ్చి అవసరమైతే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామంటూ బూటకపు హామీలు గుప్పించిన చంద్రబాబు అధికారం చేపట్టగానే విద్యుత్ చార్జీల బాదుడు మొదలెట్టారని మండిపడ్డారు. వినియోగదారులే కరెంట్ అమ్మేలా చేస్తానంటూ ప్రగల్బాలు పలికిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీని తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందారని అన్నా రు. విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై భారం మోపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, కో ఆప్షన్ సభ్యులు దాసరి సూర్యనారాయణ రెడ్డి, ముద్దనూరు మండల ఇంచార్జ్ శ్రీనాథ్ రెడ్డి, పార్టీ నాయకులు జయరామకృష్ణారెడ్డి, మాడిశెట్టి శివ, పెద్దన్న పాడు సాంబశివారెడ్డి, మల్లు కేశవరెడ్డి, ఎల్లారెడ్డి, కేశవరెడ్డి, హరికృష్ణ యాదవ్, మోపురి ప్రశాంత్‌లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డితో బివిఎస్ ట్రాన్స్పోర్ట్ అధినేత భేటీ



పులివెందుల, మేజర్‌న్యూస్ : వైయస్సార్సీపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తో బి వి ఎస్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వైయస్ జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా పర్యటనలో భాగంగా గురువారం జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమాల్లో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా వాటిలో భాగంగా బి వి సుబ్బారెడ్డి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలవగా ఎలా ఉన్నావ్ సుబ్బారెడ్డి అని పేరుతో పిలిచి ఆప్యాయంగా హత్తుకొని చిరునవ్వుతో పలకరింపగా సుబ్బారెడ్డి పలు విషయాలను వారితో ముచ్చటిస్తూ వారి దృష్టికి తీసుకువెళ్లారు వెంటనే జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఏది ఏమైనా నేను ఉన్నాను ఎవరు అధైర్యపడవలసిన అవసరంలేదని భరోసా నమ్మకాన్ని కల్పించడంతో సుబ్బారెడ్డి జగన్మోహన్ రెడ్డితో రానున్న రోజులలో మీరు మళ్ళీ ముఖ్యమంత్రిగా అవుతారని ప్రజల గుండెలలో స్థిరస్థాయిగా ఉన్నారని, కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయని వారితో భేటీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో బివిఎస్ ట్రాన్స్పోర్ట్ సిబ్బంది, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వియన్ పల్లి మండల బిజెపి అధ్యక్షునిగా తులసి నాయుడు

వీరపునాయన పల్లి, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షునిగా ఎన్నుకోడానికి శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మండల అధ్యక్షునిగా జి తులసి నాయుడు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ పార్టీ మండల సమావేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జిల్లా అధ్యక్షుడు సంస్థాగత ఎన్నికల ప్రముఖ ఉప్పల శ్రీనాథ్ రెడ్డి సమక్షంలో తులసి నాయుడు ని మండల అధ్యక్షునిగా ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో గుత్తిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెంగి రెడ్డి సుబ్బారెడ్డి, గజ్జల రామకృష్ణారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పాలెం సురేష్ కుమార్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు గావేశ్వర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి నరేష్ నాయుడు మండల క్రియాశీలక సభ్యులు మరియు బూతు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ పథకాలను రైతులు ఉపయోగించుకోవాలి

### ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను ప్రతి రైతు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు .శుక్రవారం స్థానిక ఏడిఏ కార్యాలయ ఆవరణంలో ఏ డి ఏ నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన డ్రిప్పు ఇరిగేషన్ పరికరాలు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ శాతం వ్యవసాయంపై ఆధారపడే రైతులేనని వ్యవసాయానికి నేల ఎంతో అవసరమని ఆ నేలకు అవసరమైన నీరు పోషక పదార్థాలు అందినప్పుడే మంచి పంటలు వచ్చి దిగుబడి అధికంగా వస్తాయని తెలిపారు ఈ ప్రాంతంలో ఎక్కువ శాతం వర్షాధార పంటలే పండిస్తారని వర్షాలు లేనప్పుడు పంటలు పండని పరిస్థితిని వాటిని అధిగమించేందుకే డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిని తెచ్చారని ఆయన తెలిపారు ఉన్న నీటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత రైతులపై ఉందన్నారు పొలాలకు కాలువల ద్వారా నీరు పట్టే సమయంలో కాలువల దారిని అధిక శాతం మీరు భూమిలోకి ఇంకిపోతు వృధాగా పోతుందన్నారు గత రెండు నెలలుగా ఆర్బీగలలో రైతులు రిజిస్టర్ చేసుకున్నారు మొట్టమొదటగా మన కమలాపురం లోనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాము సన్న చిన్న కారు రైతులైన ఐదు ఎకరాల లోపల ఉన్న వారికి 90 శాతం సభ్యులతో ఐదు ఎకరాల పైనున్న ఎస్సీ, ఎస్టీ బీసీ ఓసీ రైతులకు 7 శాతం సబ్సిడీతో ఈ పరికరాలను అందిస్తున్నామన్నారు కమలాపురం నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతం కాబట్టి కరువు ప్రాంతం కూడా కాబట్టి ముందుగా కమలాపురంలో రైతులకు ఈ పరికరాలు పంపిణీ చేయాలని సీఎం గారి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి మొదటగా కమలాపురంలోనే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు ఇంకా ఎవరైనా ఆన్లైన్లో నమోదు చేసుకోండి. పరికరాలు అవసరమైన వారు ఇప్పుడు కూడా ఆన్లైన్లో నమోదు చేసుకుంటే వారికి కూడా 15 రోజుల్లో డిప్పు పరికరాలు వచ్చే విధంగా చూస్తామన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ఈ బడ్జెట్ అయిపోయిన మరి కొద్దిగా బడ్జెట్ కావాలని అడిగి రైతులకు ఇస్తామన్నారు మంచి పని చేయాలని ఉద్దేశం ఉందా లేదా అని ఏదైనా సాధ్యమని ఆయన తెలిపారు నాయకుని అయిన గల రైతులకు సేవ చేయాలని ఉద్దేశం ఉండాలా అని కానీ కొంతమంది జరిగే పని కూడా చెడగొట్టే విధంగా ఉన్నారని అలాంటివారిని ప్రజలు తిరస్కరించాలని తెలిపారు రైతుకు ఏదో రకంగా మేలు చేయాలని తపన ఆలోచన చంద్రబాబు నాయుడు లో ఉందని గతంలో కూడా రాష్ట్రం విడిపోయిన కానీ ఆర్థికంగా ఇబ్బంది ఉన్న రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అప్పుడే డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను పంపిణీ చేసిన ఘనత చంద్రబాబు నాయుడు అన్నారు ఎడారి దేశంలో కూడా పంటలు పండిస్తున్నారు అంటే అది డ్రిప్ ఇరిగేషన్ పరికరాల ద్వారానే ఆయన తెలిపారు భూమిలో నుంచి 100% నీరు బయటకు తోలుతే తోడితే మనకు అవసరమయ్యేది 20 శాతమేనని మిగతా ఇనవ శాతం నీరు వృధాగా పోతుందన్నారు ఇలాంటి టెక్నాలజీ వాడుకోవలన శ్రమ తక్కువగా ఉంటుందని రైతులకు సమయం ఆదా అవుతుందని నీటిని కూడా ఆదా చేయవచ్చునని తెలిపారు ప్రతి రైతు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని గతంలో తీసుకున్న వారు కూడా మళ్లీ తీసుకునేందుకు అర్హత ఉన్నారని ఒకసారి తీసుకుంటే రాదు అనేది వద్దు అని అవసరమైతే మళ్లీ ఇప్పుడు ఇచ్చినందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు

# కాల్పుల కేసులో ముద్దాయి అరెస్ట్

## నాటు తుపాకి, 129 గుండ్లు స్వాధీనం

## మీడియా సమావేశంలో అర్బన్ సీఐ చంద్రశేఖర్



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఈనెల 22వ తేదీన రాయచోటి మండలం మాధవరం గ్రామం కాటిమాయకుంట సమీ పంలో ఉన్న గుట్టలో కాల్పులు జరిపిన నిందితుడు మోడీ రమణప్ప నాయుడును అరెస్టు చేసినట్లు అర్బన్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. వివ రాలు ఇలా ఉన్నాయి. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు, రాయచోటి డియస్పీ క్రిష్ణ మోహన్ పర్యవేక్షణలో రాయచోటి పోలీస్ స్టేషన్ యస్.ఐ.లు జె.నరసింహారెడ్డి అబ్దుల్ జహీర్, శ్రీనివాసనాయక్ తమ సిబ్బంది కేసు విచారణలో భాగంగా గ్రామంలో సోదాలు నిర్వహిస్తూ అన్ని కోణాలలో దర్యాప్తు ముమ్మురం చేస్తూ ఉండగా శుక్రవారం కాల్పుల కేసులో ముద్దాయి అయిన రాయచోటి మండలం మాధవరం గ్రామం గురికినివాండ్లపల్లికు చెందిన ముడి రమణప్ప నాయుడును పంచాయతిదారుల సమక్షంలో అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం అతని స్వాధీనంలో ఉండిన ఒక నాటు తుపాకీని మరియు దానిలో వాడే మూడు రకాల 129 గుండ్ల ను, 130 గ్రాముల నల్ల మందును స్వాధీనం చేసుకోవడం జరిగిం దన్నారు. ముద్దాయి రమణప్పనాయుడు తన తండ్రి కాలం నుండి ఒక నాటు తుపాకీ ఉండేదన్నారు. ఆ క్రమంలో ముద్దాయి 21వ తేదీన శనివారం రాత్రి తన ఇంట్లో ఉండిన నాటుతుపాకీ తీసుకొని వేటకు భయలుదేరి కాటిమాయకుంట గ్రామ సమీపంలోని దేవరగుట్ట సమీ పానికి పోయి అడవి పందుల కోసం మాటు వేయడం జరిగిం దన్నారు. అదే క్రమంలో కాటిమాయకుంట గ్రామ సమీపంలో గుడిసె లు వేసుకొని జీవనం సాగిస్తున్న పూసల కులానికి చెందిన హను మంతు, అతని బందువు రమణ అను వారు కూడా అదే రోజు సాయం త్రం అడవి జంతువుల కోసం వలలు వేసి ఇంటికి రావడం జరిగిం దన్నారు. మరుసటి రోజు తెల్లవారుజామున గుడిసెల నుండి భయలు దేరి వలలు వేసిన ప్రాంతానికి పోయి అక్కడ వలలకు ఏమైనా అడవి జంతువులు పడినాయా అని మబ్బులో వెతుకుతూండగా అక్కడే పందుల కోసం ముందుగానే మాటు వేసిన ముద్దాయి రమణప్ప నాయుడు హనుమంతు, పందులు అనుకోని తన వద్ద ఉన్న తుపాకితో కాల్చడం జరిగిందన్నారు. ఇరువురు గట్టిగా అరచి వారి వలలను అక్కడే వదిలి రక్త గాయాలతో వారి గుడిసెల వద్దకు వచ్చినట్లు ఆయన తెలిపారు. తర్వాత హను మంతు ను చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించడం జరిగిందన్నారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సిఐ తెలిపారు. ఈ కేసు లో ప్రతిభ కనబరిచిన రాయచోటి పోలీస్ స్టేషన్ సీఐ చంద్రశేఖర్‌యస్.ఐలు నరసింహారెడ్డి, అబ్దుల్ జహీర్, శ్రీనివాస నాయ క్, సిబ్బందిని, రాజశ్రీ అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అభినందించారు.

# వైఎస్ జగన్‌కు ఆహ్వాన పత్రికను ఇచ్చిన వైసిపి యువ నాయకులు ఫర్దిన్



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు మండలం వైసిపి కోఆప్షన్ నెంబర్ అన్వర్ భాష మనవడు ఎంపీటీసీ రౌఫ్ తనయుడు వైసిపి సీనియర్ నాయకులు కరీ ముల్లా అల్లుడు ఫర్దిన్ ఈరోజు పులివెందులలో మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నివాసంలో ప్రత్యేకంగా కలిసి తన పెళ్లి పత్రిక ఆహ్వానాన్ని అందజేసి కచ్చితంగా వివాహానికి రావాలని చెప్పడం రైల్వే కోడూరు యువ నాయకులు ఫర్దిన్ కోరారు.

# మాజీ సీఎం జగన్ విధానాలతోనే ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : మాజీ సీఎం జగన్ విధానాలతోనే ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడుతోందని, తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని జగన్ పనిగా పెట్టుకున్నాడన్నారు. కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదన జగన్ హయాంలోనే జరిగిందని, వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే ఛార్జీలు పెంచాలని డిస్కంలు ఈఆర్సీని కోరా యన్నారు.10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన వైసీపీకి ధర్నాలు చేసే హక్కు లేదన్నారు.జగన్ పాపాలు నేడు శాపాలుగా మారాయని,గడిచిన గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్లలలో ట్రూఆఫ్ చార్జీల పెరుగుదలకు కర్త,కర్మ,క్రియ జగనేన్నారు. యూనిట్ విద్యుత్తు 5కే వస్తున్న జగన్ కొనలేదని,కమిషన్లకు కక్కుర్తి పడి యూనిట్ విద్యుత్తు 8కి కొన్నారన్నారు.గత ప్రభుత్వ అవినీతి అసమర్థత వల్ల డిస్కొంట్లకు నష్టం విద్యుత్ ఒప్పందాల్లో రూ.1,750 కోట్ల అవనీతి జరిగినట్లు అమెరికా కోర్టు తేల్చిందన్నారు.జగన్ అండ్ కోను ప్రజలు ఛీకొట్టిన సిగ్గు లేకుండా కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేయడానికి పూనుకోవడం హాస్యాస్పదమన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చావిడి కిట్టన్న,రవికుమార్,ప్రభాకర్,మదార్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

## ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ

## మన్మోహన్ సింగ్‌కు కొవ్వొత్తులతో నివాళులు



కేవి పల్లి మేజర్ న్యూస్ భారతదేశ ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశ అభివృద్ధికి నూతన ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చి చరిత్రలో చెరగని ముద్ర వేశారని, ఆయన మరణం దేశానికి తీరని లోటని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ అన్నారు.మన్మోహన్ సింగ్ హఠాన్మరణంతో శుక్రవారం పీలేరులోని గాంధీ కూడలి నందు పూల మాలలు వేసి అంజలి ఘటించారు తదుపరి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ దేశంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రశంసలు అందుకున్న గొప్ప నేత, మేధావి మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా పనిచేసిన ఆయన ఎన్నో అద్భుతమైన సంస్కరణలను అమలు చేశారని అన్నారు. 1991 లో దేశ ఆర్థిక మంత్రిగా పనిచేస్తూ ఆర్థిక పురోభివృద్ధికి ఎన్నో ప్రణాళికలు రూపొందించారన్నారు. నేడు దేశ ఆర్థిక పటిష్టతకు ఆనాడు మన్మో హన్ సింగ్ వేసిన పునాదులే కారణమని చెప్పారు. నేడు భారతదేశంలో వణికి స్తున్న ఉగ్రవాదులను అణచివేసేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కూడా మన్మోహన్ సింగ్ హయాంలోనే అవతరించిందని చెప్పారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన చంద్రయాన్, మంగళయాన్ ప్రధానిగా మన్మోహన్ నేతృత్వంలో తీసుకున్న నిర్ణయాలని అన్నారు. దేశంలోని చిన్నారులకు విద్యాహక్కు చట్టం, సామాన్యుడి కోసం ఆహార భద్రత చట్టం, ప్రతి పౌరుడికి ఆధార్ కార్డులు వంటి కీలకమైన నిర్ణయాలను తీసుకున్న ఘనత మన్మోహన్ సింగ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉచితంగా చదువు కునేలా నిబంధనలను రూపొందించారన్నారు. తాను ప్రధానమంత్రిగా కొనసాగి నంత కాలం భారత దేశ గౌరవాన్ని కాపాడటంలో వెనక్కు తగ్గలేదన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు సాయిసంపత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి యూసఫ్ ఎన్ఎస్‌యూఐ నాయకులు సాధిక్, పవన్, రెడ్డిశేఖర్, సాంబశివ, ఇమ్రాన్, సాయి పాల్గొన్నారు.

# మాట తప్పిన బాబు

## మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ గత ఎన్నికలలో హామీలలో అప్పటి ప్రతిపక్ష లేదా ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యుత్ బకాయిలను పెంచము అని చెప్పి ఎట్టకేలకు బాదుడు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం రాష్ట్ర వైసీపీ పిలుపుమేరకు విద్యుత్ ధరల పెంపుపై నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో నిరసన కార్యక్రమాన్ని కోడూరు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అవినీతి పాలన కొనసాగుతుందని దీనిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో రాక్షస పాలనకు నాంది పలుకుతున్నారని వారు అన్నారు. అప్పటి ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నీతివంతమైన పాలన కొనసాగించారని రాష్ట్రంలో ఎప్పుడు సురక్షితంగా ప్రజలు ఉండేవారని అని ప్రస్తుతం దుర్భిక్ష పాలనకు శ్రీకారం చుట్టారని వారు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు పం జం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి, చెవ్వు శ్రీనివాసులరెడ్డి, కిషోర్ రెడ్డి, గుత్తి రెడ్డి హరినాథ రెడ్డి,దార్ల రామనాథం, విజయ్‌కుమార్ రెడ్డి, వైసీపీకి చెందిన సర్పంచులు కోడూరు ఉప సర్పంచ్ తోట శివసాయి, ఆర్.వి రమణ, సుబ్రహ్మణ్యం రాజు, హరికృష్ణ రెడ్డి, చంద్రశేఖర్, చంద్రశేఖర్, రామకృష్ణ, వైయస్ అన్వర్ భాష, కరిముల్లా, కవితా చెంగల్రెడ్డి, ద్రమ్ము రఘు,ఐదు మండలాలకు చెందిన వైసిపి శ్రేణులు పాల్గొని కోడూరు విద్యుత్ శాఖ ఏడి భాస్కర్‌రావుకు వినతి పత్రాన్ని అందజేశారు.

# టిడిపి కార్యకర్తలపై వైసీపీ శ్రేణులు దాడి



గాలివీడు,మేజర్ న్యూస్ తాళాల విషయంలో ఎంపీడీవో జవహర్ బాబుపై వైసీపీ మాజీ ఎంపీపీ జిల్లా సుదర్శన్ రెడ్డి అతని అనుచరులు దాడి చేస్తున్న విషయాన్ని గమనించిన ఫీల్డ్ అసిస్టెంట్లు కార్యాలయ సిబ్బంది గది లోపలికి వెళ్లి దాడులను అడ్డుకున్నారు. ఎంపీడీవో పై దాడిని అడ్డుకోవడంతో వైసిపి నాయకులు తిరిగి టిడిపి నాయకులైన శ్రీకాంత్ ,నాయుడు, అంజి ,మిగతా వారిపై దాడి చేసి చేసినట్లు వారు పేర్కొన్నారు. వైసిపి నాయకుల దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని అధికారం కోల్పోయామని బాధను భరించలేక అధికారుల పైన టిడిపి నాయకులు పైన దాడులు చేస్తున్నారని వారు తెలిపారు. తాము ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో లేకుండా ఉండింటే ఎంపీడీవోను చంపేవారిని తెలిపారు. ముక్కుమీడిగా వైసిపి నాయకులు ఎంపీడీవో పై దాడి చేయడాన్ని తాము గమనించి అక్కడికి వెళ్లి అడ్డుకున్నామని తెలిపారు. వైసిపి అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో టిడిపి నాయకుల పై ఎన్నోసార్లు దాడి చేశారని, ప్రస్తుతం కూడా వారి సంస్కృతి ఇలాగే కొనసాగుతున్నదని తెలిపారు. వైసీపీ శ్రేణులను వెంటబెట్టుకుని ఎంపీడీవో కార్యాలయం ఊళ్లో కేకలతో అరుస్తూ దాడులు చేశారన్నారు. దాడులతో అధికారులను టిడిపి నాయకులను భయపెట్టి తమ అధికారాన్ని చలాయించాలని చూస్తున్నారని వారు తెలిపారు. ఎంపీడీవో పైన తమ పైన దాడి చేసిన వారిని పట్టుకుని కఠిన శిక్షలు పడేలా చూడాలని వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ రాయచోటి నియోజకవర్గంలోని యువతి, యువకులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పలు రంగాలలో ఉపాధి అవకాశాలను అందించడానికి అవసర మైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నారా లోకేష్ సారథ్యంలో సీడ్ ఏపీ ద్వారా నిరుద్యోగ యువతకు వివిధ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపడు తున్నారు. ఈ శిక్షణా కార్యక్రమాల ద్వారా యువత నైపుణ్యం పెంపొందించి, పరిశ్రమ అవసరాలకు సరిపడే నైపుణ్యం పెంపొందించి, వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నాణ్యమైన రెసిడెన్షియల్ శిక్షణలను అభ్యర్థులకు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. శిక్షణా సమయంలో కెరీర్ కౌన్సెలింగ్, యూనిఫాం, వసతి, ఆహారం, స్టడీ మెటీరియల్, రవాణా సదుపాయాలు, ఉద్యోగానికి కావాల్సిన శిక్షణ అందిస్తారన్నారు.శిక్షణ పూర్తయిన తర్వాత ఉపాధి అవకాశాల కొరకు ఎన్ఎస్‌డిసి ద్వారా సర్టిఫికేషన్ ఇవ్వడం జరుగు తుందన్నారు. అభ్యర్థులకు 3 నెలల పాటు శిక్షణ అందిస్తారన్నారు. యువతి యువకులు వారి బయోడేటాను రాయచోటి పట్టణంలోని నైపుణ్యా భివృద్ధి శిక్షణ కార్యాలయంలో అందజేసి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి యువతకు పిలుపునిచ్చారు.

# నేటి విద్యార్థులే రేపటి సైంటిస్టులు

## టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు





రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్: రాయచోటి పట్టణం శ్రీ సందీప్ హైస్కూల్ నందు శుక్రవారం నాడు కలామ్స్ విజన్ 2024 సైంటిఫికెల్ ప్రాజెక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి సైంటిస్టులు కావాలని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కలలు సాకారం చెయ్యాలని తెలియజేసారు. అంతకు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ బయ్యారెడ్డితో కలిసి స్కూల్ నందు వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్సిబిషన్ ప్రారంభించి విద్యార్థులతో వారు తయారుచేసిన సైన్స్ పరిజ్ఞాన్ని అడిగి తెలుసుకొని విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా స్కూల్ యాజమాన్యం మరియు ప్రోగ్రాం డైరెక్టర్ వినయ్ కుమార్ లు ప్రసాద్ బాబుకి శాలువ కప్పి ఘనసన్మానం చేశారు. ఈకార్యక్రమంలో శివగంగిరెడ్డి, హరిబాబు, శ్రీనివాసరాజు, హరినాథరెడ్డి, వెంకట్రామారాజు మరియు సందీప్ హైస్కూల్ కరస్పాండెంట్ వెంకట్రామి రెడ్డి, ప్రిన్సిపల్ జగన్ మోహన్ రెడ్డి నిర్వాహకులు టిడిపి నాయకులు మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి, వాకా వాసు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా వైసీపీ ర్యాలీ



రాజంపేట, మేజర్‌న్యూస్: రాజంపేట పట్టణంలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో శుక్రవారం పెంచిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీలో రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథ రెడ్డి,అన్నమయ్య జిల్లా వైసీపీ అధ్యక్షుడు రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆర్ అండ్ బి బంగ్లా నుంచి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు ఈ నిరసన ర్యాలీ కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెంచిన విద్యుతు చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం విద్యు త్ ఏఈ,డీయిలకు వినతి పత్రాన్ని సమర్పించారు.

# రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసమే ప్రజల చెంతకు

## తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్: రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రజల చెంతకే ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పరిష్కార మార్గాలు చూపడమే ధ్యేయంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం రాజంపేట మండలం వరదయ్య గారి పల్లి గ్రామ రెవెన్యూ గ్రామ సదస్సుకి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ సమస్యల పరిష్కారానికి మార్గం చూపే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని, సమస్య మీది పరిష్కారం ప్రభుత్వానిది అంటూ భూములకు సంబంధించిన ప్రతి సమస్యను అర్జీ రూపంలో ప్రజలు అధికారులకు సమర్పించాలని, అదేవిధంగా ఇది ప్రజా ప్రభుత్వం,ప్రజల వద్దకే పరిపాలన అంటూ పునర్ఘటించారు. ప్రశాంతత వాతావరణంలో రైతులు వారి యొక్క భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట తాసిల్దార్ గారు,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గారు,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, వరదయ్య గారి పల్లె మాజీ సర్పంచ్ కామినేని సతీష్ చౌదరి,ఎంపీటీసీ పాలేటి నాగార్జున నాయుడు,మండల అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు,గ్రామ నాయకులు నారాయణ నాయుడు, సోమయ్య నాయుడు, నరసింహులు నాయుడు,యోగి వెంకటయ్య నాయుడు, హత్యారాల మాజీ చైర్మన్ శంకర్రాజు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల ఉపాధ్యక్షులు సతీష్ రాజు,తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి సింగన పరశురాం నాయుడు,తులసి నాగేంద్ర, ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి అవినీతి వల్లే విద్యుత్ చార్జీల భారం

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ : గత ప్రభుత్వం లో జగన్మోహన్ రెడ్డి అడ్డగోలుగా అవినీతికి పాల్పడడం వలనే విద్యుత్ చార్జీలు పెరిగాయని మీరు పెంచిన విద్యుత్ చార్జీలకు మీరే ఇవాళ ర్యాలీ చేస్తుంటే ప్రజలు నవ్విపోతున్నారని, పెంచిన విద్యుత్ చార్జీల భారాన్ని చంద్రబాబు తగ్గించాలంటూ ఎంపీ అవినాష్ రెడ్డి వైసిపి నాయకులు ధర్నాలు ర్యాలీలు చేయడాన్ని ఏమంటారో ప్రజలు ఆలోచన చేయాలని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు యూనిట్ విద్యుత్తు రూ.4.86 కి కొన్నప్పుడు. విద్యుత్తు డిమాండు లేకపోయినా కమీషన్ల కోసం అధిక ధరలకు విద్యుత్తు కొంటున్నారు చంద్రబాబు అని ఆరోపించారు జగన్రెడ్డి, అదే యూనిట్ విద్యుత్తును రూ.7.20 నుంచి రూ.8.27 కి కొని నాణ్యమైన విద్యుత్తు అని ప్రజల చెవిలో ఖాళీ ఫ్లవర్లు పెట్టి... ఎన్ని వేలకోట్ల కమిషన్ నొక్కేసి ఉంటారో పక్కన పెడితే ఎన్ని వేలకోట్ల విద్యుత్ చార్జీల భారం ప్రజలపై మోపారో అర్థం చేసుకోవాలని,2014 - 19 లో బాదుడే బాదుడు అని గుండెలు బాదుకున్న జగన్మోహన్ రెడ్డి అదే కాలంలో వాడుకున్న కరెంటుకు మన నుంచి వసూళ్లు చేసినవే... ట్రూఅప్ చార్జీలు , అధిక ధరలకు జగన్రెడ్డి కొన్న విద్యుత్తుకు నొప్పి తెలియకుండా మన దగ్గర ముక్కుపిండి వసూళ్లు చేస్తున్నవే 1, 2 చార్జీలు మొన్నటివరకు ఈఆర్సీ (విద్యుత్ నియంత్రణ మండలి) చైర్మన్ గా పని చేసిన జగన్రెడ్డి బంటు నాగార్జునరెడ్డి... 2022-23 కాలంలో అధిక ధరలకు కొనుగోలు చేసిన విద్యుత్ చార్జీల భారాన్ని.. జనవరి నుంచి ఎఫ్‌పిసిఏ చార్జీలు పేరుతో వసూలు చేసుకోమంటూ అనుమతిస్తూ సంతకం పెట్టి దిగిపోయాడు ,5 ఏళ్లలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి. ఇప్పుడు దొంగే... దొంగా దొంగా అని మాజీ జగన్మోహన్ రెడ్డి వైసీపీ నాయకులు అరవడం ఎంత మటుకు సబబు అని హేతువు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొజ్జ మైసూరా రెడ్డి, ఇతర టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.,

# ఎంపీ వై.యస్ అవినాష్ రెడ్డి చొరవతో యు.సి.ఐ.ఎల్ తుమ్మలపల్లె ప్రాజెక్టు కొరకు భూమిని కోల్పోయిన బాధితులకు ఉద్యోగాలు

## ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన బాధిత కుటుంబాలు



వేముల,మేజర్‌న్యూస్: వేముల మండలం లోని స్థానిక తుమ్మల పల్లి వద్ద ఉన్నటువంటి యు.సి.ఐ.ఎల్ ప్రాజెక్టును 2005 వ సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయమంలో ఏర్పాటు చేశారు. 2005వ సంవత్సరములో, యు.సి.ఐ.ఎల్ ప్రాజెక్ట్ కోసం,తుమ్మల పల్లి,మబ్బు చింతల పల్లి,రాచకుంట పల్లి,కనం కింద కొట్టల,వేల్పుల,భూమయ్య గరిపల్లి గ్రామాల మధ్యలో వారి భూములలో ప్రాజెక్టును ఏర్పాటు చేశారు అయితే వేల్పుల,మీదిపెంట్ల రెవెన్యూ గ్రామ పొలాలను, తుమ్మలపల్లె ప్రాజెక్టు కోసం స్వాధీనం చేసుకున్నారు. తదుపరి 2007వ సంవత్సరములో భూములను కోల్పోయిన వారికి నష్టపరిహారము చెల్లించారు,మరియు అర్హులైనటువంటి భూ నిర్వాసితులకు పర్మనెంట్ ఉద్యోగాలను కూడా కల్పించడం జరిగినది. అయితే పెద్దమొత్తములో భూ సేకరణ చేయటంలో, సేకరించిన భూముల మధ్యన కొంత భూమి స్వాధీనపరచుకోకుండా విస్మరించబడింది. అప్పటినుండి వాటిని స్వాధీనపరచుకొని ఉద్యోగాలు కల్పించమని భూ నిర్వాసితులు కంపెనీ వారిని అడుగుతూనే ఉన్నారు,కానీ ఉద్యోగాలు కల్పించక పోవడం తో ఈ విషయం ను కడప పార్లమెంట్ సభ్యులు వై.యస్ అవినాష్ రెడ్డి చొరవ తీసుకొని కంపెనీ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి విస్మరించబడిన భూములను స్వాధీనపరచుకొని ఆ భూ నిర్వాసితులకు ఉద్యోగాలను కల్పించాలని పోరాడారు. చివరికి 2019వ సంవత్సరంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,వైఎస్ అవినాష్ రెడ్డి చొరవతో కడప కలెక్టర్ విస్మరించబడిన భూములకు నష్టపరిహారమును చెల్లించడం జరిగింది. ఆ తరువాత యు.సి.ఐ.ఎల్ కంపెనీ వారు, ముందుగా ఇచ్చినటువంటి 4 ఉద్యోగాలను 2022లో పర్మినెంట్ చేయడం జరిగింది. ఇప్పుడు ఇంకో 7 ఉద్యోగాలను యు.సి.ఐ.ఎల్ కంపెనీ బాధితులకు కల్పించటం జరిగినది. ఇందుకుగాను ఉద్యోగాలు పొందిన భూనిర్వాసితులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,వై.యస్ అవినాష్ రెడ్డికి మరియు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ వారికి రుణపడి ఉంటామని తెలిపారు. అర్హులైనటువంటి భూ నిర్వాసితులకు పర్మనెంట్ ఉద్యోగాలను కల్పించిన యు.సి.ఐ.ఎల్ కంపెనీ వారికి ,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కివై.యస్ అవినాష్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

# మాజీ ప్రధాని మృతి దేశానికి లోటు

## మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు



రైల్వేకోడూరు(రూరల్) మేజర్‌న్యూస్ దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆకస్మికంగా మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయం అని రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కే శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలపాటు మౌనాన్ని పాటించి ఆర్థిక లోటుపాట్ల లో దీటుగా పనిచేసిన ఏకైక ప్రధాని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి,ఉప సర్పంచ్ తోట శివసాయి, గునిశెట్టి రమేష్, పారిశ్రామిక వేత్త గుత్తి రెడ్డి హరినాథరెడ్డి, జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, రమేష్, నాగేంద్ర, శివారెడ్డి, బత్తల సుబ్రహ్మణ్యం, కృష్ణారెడ్డి, రమణారెడ్డి, దొంతిరెడ్డి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఎన్.వి పౌండేషన్ ఆశ్రమంలో అన్నదానం



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : పిటియం మండలం,యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సభ్యులు మిండిగళ్ళు లక్ష్మణ్ స్నేహితుడు ఎన్.ఆర్.ఐ గుత్తి కిరణ్‌కుమార్ కుమారుడు సాయి సాత్విక్ పుట్టినరోజుని పురస్కరించుకొని మాలూరు సమీపంలోని ఎం.ఎన్.వి ఫౌండేషన్ ఆశ్రమంలోని 80 మంది చిన్నపిల్లలకు అన్నదానంపండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్, సభ్యులు అనిల్ లక్ష్మణ్ కుటుంబ సభ్యులు శ్రావణ్ రాజు,వాణి పాల్గొన్నారు.చిన్నారులకు అన్నదానం చేసిన ఫౌండేషన్ సభ్యులకు ఎం.ఎన్.వి ఆశ్రమ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# మదనపల్లె ఘటనలో ఎవరిపైన కేసులు నమోదు చేయొద్దు

## డీఎస్పీకి కూటమి నాయకుల విజ్ఞప్తి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లె పట్టణంలో రెండు రోజులు క్రితం జరిగిన ఘర్షణ కారణంగా, ఆ వివాదానికి సంబ oదించి జిల్లా ఎస్పి విద్యాసాగర్ నాయుడు 50 మందిపై కేసులు పెట్టాలని వెల్లడించిన సంగతి విధితమే.ఈ నేపథ్యంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆధ్వర్యంలోని కూటమి నాయకులు, మదనపల్లె డీయస్పీ కొండయ్యా నాయుడుని కలిసి కాసేపు చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సున్నితమైన అంశాల పట్ల కొద్దిగా ఆచుతూతూచి నిర్ణయాలు తీసుకోవాలని, ఆవిధంగా కేసులు పెట్టడం సమంజసం కాదన్నారు.కావున ఈ ఘటనలో ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని ఎవరిపైనా కేసులు పెట్టకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబుతో పాటుగా టీడీపీ నాయకుడు దొరస్వామి నాయుడు, సీనియర్ బీజేపీ నాయకులు బండిఆనంద్, మదనపల్లె అసెంబ్లీ కన్వీనర్ భగవాన్, జర్మన్ రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఆరోగ్య వివరాల నమోదులో సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదు



కేవిపల్లె మేజర్ న్యూస్ కంభంవారి పల్లె మండలం గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వగళ్ల గ్రామంలో ఉన్న హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారుల బృందం (డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ టీం) తనిఖీ చేసింది. జిల్లా గణాంకాల అధికారి ఓబుల్ రెడ్డి, నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమ అధికారి మునిరాజ, ఆరోగ్య విద్య భోధకులు బలరామ రాజులతో కూడిన బృందం కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్లలోని డేటాను ఆర్.సి.హెచ్., యూ-విన్, హెచ్.యం.ఐ.యస్ పోర్టల్స్ లో నమోదైన వివరాలతో సరిపోల్చి, సరైన డేటాను నమోదు చేశారా? లేదా? అని తనిఖీ చేశారు. గ్రామంలో ఎంపిక చేయబడిన గర్భవతులకు, చిన్నపిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించి పోర్టల్స్ లో నమోదైట్కన హిమోగ్లోబిన్ లెవెల్స్ ని పరిశీలించారు. వారికి రక్తహీనత రాకుండ తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మాతా శిశు సంర క్షణ కార్డులలోని వివరాలను పరిశీలించారు. నారమాకుల పల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఎంపిక చేయబడిన యుక్త వయ స్సు బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహార ఆవశ్యకత గురించి ఆరోగ్య విద్య భోధించారు. సి.హెచ్.ఓ. ఎ.యన్.యం. అన్ని జాతీయ ఆరోగ్య కార్య క్రమా ల్లో సమన్వయంతో సమిష్టిగా పనిచేసి గ్రామీణులకు సేవలందిం చాలని, వాటి వివరాలను రిజిస్టర్లు మరియు ఆన్ లైన్ పోర్టల్స్ లో నమోదు చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, తప్పులు దొర్లితే వారే భాధ్యత వహించాల్సి ఉంటుందని సూచించారు. గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రేష్మ ఆదేశాలననుసరించి కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారిణి భాగ్యలక్ష్మీ, పబ్లిక్ హెల్త్ నర్సు రమాదేవి, సూపర్ వైజర్లు రుక్మిణి, పురుషోత్తం, సి.హెచ్.ఓ.లు లోకేశ్వరి, భావన, ఎ.యన్.యం. అలేఖ్య, ఆషా కార్యకర్తలు ధనలక్షీ మరియు శంకరమ్మ పాల్గొన్నారు.

# ఆర్ఎస్ రోడ్‌లో కూలడానికి సిద్ధంగా అతి పురాతనమైన వేపచెట్టు



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు మండలం ఆర్ఎస్ రోడ్‌లో కూలడానికి సిద్ధంగా ఉన్న అతి పురాతనమైన వేపచెట్టు దీనిపై అధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు ఎందువలంటే అసలే వర్షాకాలం కావడంతో ఎప్పుడు కోలుతుందో అని అక్కడ స్థానికులు బిక్కుబిక్కుమంటు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని జీవిస్తున్నారు.

# హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా ఎస్పీ, డీఎస్పీ ఆదేశాల మేరకు రైల్వేకోడూరు అర్బన్ సీఐ హేమ సుందర్, ఎస్సై నవీన్ బాబు, సిబ్బందితో కలిసి, 'హెల్మెట్ పెట్టుకోండి.. ప్రాణాలను కాపాడుకోండి' అని రైల్వేకోడూరు పుర వీధిలో హెల్మెట్లు పెట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ పెట్టుకొని బైకు నడపాలని లేకపోతే ఫైన్స్ వేస్తామని హెచ్చరించారు. రైల్వే అకౌంటర్లో రాష్ట్ర డ్రైవింగ్ చేసిన డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలతోలిన వారి మీద పూర్తి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వంలో గ్రామాలు సస్యశ్యామలం



నందలూరు మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వంలో గ్రామాలు సస్యశ్యామలంగా మారాయి అని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి అన్నారు. నందలూరు మండలంలోని పాటూరు చెరువు అలుగు పొంగడంతో నీటి సంఘం అధ్యక్షులు శంకర్ రాజు ఆధ్వర్యంలో అలుగు వద్ద మేడా విజయ శేఖర్ రెడ్డి పూజలు నిర్వహించి జల హారతి ఇచ్చారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాకతో చెరువులకు జలకళ ఉట్టిపడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎక్కడ కూడా త్రాగు సాగునీటికి ఇబ్బందులు లేకుండా వేల కోట్లు రూపాయలు ఖర్చు చేసి చెరువులకు సాగునీరు అందించాలన్న సంకల్పం నేడు రాష్ట్రవ్యాప్తంగా నెరవేరింది అన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా చెరువులకు నీరుమళ్లిచ్చి వారు పంటలు వేసుకునే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఐదేళ్లలో చెరువుల అభివృద్ధికి వైకాపా ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. చెరువులు నిండడం ద్వారా అటు సాగునీరు త్రాగునీటికి ఇబ్బందులు ఉండవన్నారు. భూగర్భ జలాలు పెరగడంతో పొలాలన్నీ పచ్చని పైర్లుతో నిండిపోతాయని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా చేయడం కూటమి ప్రభుత్వం ఆకాంక్ష అని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాటూరు నీటి సంఘం అధ్యక్షులు లవిడి శివశంకర్ రాజు, నాగిరెడ్డి పల్లె సర్పంచ్ జంబు సూర్యనారాయణ , మాజీ నీటి సంఘం అధ్యక్షులు తోట శ్రీనివాసులు, శంకర్, భువనబోయిన లక్ష్మీ నరసయ్య సుబ్బా రెడ్డి, బాబు,సుబ్రహ్మణ్యం, శ్రీను, వైమణ్యం, అక్బర్ సాహెబ్, పాటూరు ఉప సర్పంచ్ జయమ్మ, చెన్నకేశవులు మహిళలు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక రెవెన్యూ సదస్సు



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వము త్వరితగతిన ప్రజా రెవెన్యూ సమస్యలు తీరేందుకై జిల్లా, నియోజకవర్గ, మండల, పంచాయతీ,గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో సదస్సులు ఏర్పాటు చేసిన నేపథ్యంలో మండల కేంద్రమైన ఒంటిమిట్ట ఎంపీడీవో సభా భవనంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి. బాలసుబ్రమణ్యం హాజరు కావడం జరిగింది. మండల స్థాయి టిడిపి నాయకులు ఆయనకు టపాసులతో, పూలమాలలతో ఆహ్వానం పలికారు. అనంతరం ఈ సందర్భంగా సమావేశంలో మాట్లాడుతూ అత్యంత త్వరితంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజా రెవెన్యూ సమస్యలు తీరెందుకు రాష్ట్ర ప్రభుత్వము రెవెన్యూ సదస్సులు అనే చక్కటి కార్యక్రమాన్ని రూపొందించడం అవన్నీ విజయవంతం కావడం శుభ పరిణామం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆక్రమించుకున్న భూ బకాసురుల చేతుల్లో ప్రభుత్వానికి చెందిన భూములను , నిరుపేదల స్థలాలను చిట్టాపద్దులతో సహా వెలికి తీసి ప్రజలకు న్యాయం చేసి అక్రమ దారులను తగిన విధంగా శిక్షించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు రైతుల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకొని అర్జీలు స్వీకరించి ఆ సమస్యలు కేవలం 45 రోజుల లోపల తీర్చి పరిష్కారం చూపడం జరుగుతుందన్నాడు. జిల్లాలో భూ సమస్యలు లేకుండా అధికారులు శాశ్వత పరిష్కారం చూపి ప్రజలకు ఒక నమ్మకాన్ని కలిగిస్తారన్నాడు. అనంతరం ఆయన రెవిన్యూ అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రజల నుంచి అర్జీలు తీసుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఒంటిమిట్ట తాసిల్దార్ వెంకట రమణమ్మ, డిప్యూటీ తాసిల్దార్ అంజన్న గౌరీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా పోరుబాట



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :మాజీ ముఖ్యమంత్రి,వైఎస్సార్సీపీ జాతీయ అధ్యక్షులు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెంచిన కరెంట్ చార్జీలకు నిరసనగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు మద్ధతుగా తలపెట్టిన కరెంట్ చార్జీలపై వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ పోరుబాట కార్యక్రమం తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు బి.కొత్తకోట పట్టణం, బీసీ కాలనీ యందు గల శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం నుండి జ్యోతి చౌక్ మీదుగా దిగు బస్టాండ్ వరకు నిరసన యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పెంచిన కరెంట్ చార్జీలు మధ్యతరగతి ప్రజలు నడ్డివిరిచే విధంగా ఉందని కూటమి ప్రభుత్వం అధికారం కట్టపెట్టడంపై ప్రజలు బాధపడుతున్నారన్నారు. నిరసన అనంతరం విద్యుత్ శాఖ ఏడి ఏఈకి పెరిగిన విద్యుత్ ఛార్జీలపై మెమరాండం అందజేశారు. కార్యక్రమంలో వైసిపి అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీల్ అహ్మద్,ఎంపీపీ మహమ్మద్,వైసిపి పట్టణ కన్వీనర్ సి.ఆర్ చిన్నికృష్ణ, కంచి శ్రీకాంత్ రెడ్డి,మాజీ జడ్పిటిసి ప్రదీప్ రెడ్డి,జేఏసీ కన్వీనర్ రెడ్డి హరి,వైస్ ఎంపీపీ ఖాదర్ వలి,జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్ భాష,హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కంచి సురేందర్ రెడ్డి, కోబిఆప్షన్ మెంబర్ నాజర్,ఎస్ఎస్ ఫయాజ్,ఎం.వి కృష్ణయ్య,కంచి కోదండ, రాపూర్వారి పల్లి మాజీ సర్పంచ్ గౌతంరెడ్డి,రాయల్ సలీం,జగన్ నిజం నరసింహనాయుడు,నక్క సంతోష్,తుమ్మగింజలు జనార్ధన్,జి.చాంద్ భాష,చిట్ట గౌతంరెడ్డి, ముజా, ప్రదీప్, సబ్జీ, జీ.వి రామకృష్ణ, జయ, బోయవీధి మంజు, రఫీ, సాయి, జైపాల్ రెడ్డి,బాబు రెడ్డి, కురుబలకోట, తంబళ్లపల్లి, మొలకల చెరువు, పెద్దమండెం, ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# పేదల బండికి బ్రేకులు



నందలూరు మేజర్ న్యూస్: పేదల బండిగా పులువ బడే ఇంటర్ సిటీ రైలు కు బ్రేకులు పడ్డాయి. తిరుపతి నుండి హుబ్లీ వరకు(07657) వెళ్లే ఇంటర్ సిటీ రైలు నేటి నుండి ఫిబ్రవరి 28 వ తేదీ వరకు నిలుపుదల చేస్తున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే హుబ్లీ నుండి తిరుపతికి వెళు ళ్ళ రైలు(07658) రేపటి నుండి మార్చ్ 1వ తేదీ వరకు అంటే సుమారు రెండు నెలల పాటుగా ఈ మార్గంలో తిరగదని తెలిపారు. పేదలకు సౌకర్యవంతంగా ఉన్న ఈ రైలు నిలుపుదలతో ప్రజలు తీవ్ర నిరాశకు గురి అయ్యే అవకాశం ఉంది. తక్కువ ధరతో ఈ ప్రాంతంలో తిరిగె ఈ రైలు లేకపోవడం వల్ల బస్సులలో ప్రయాణం తో ప్రజల అవస్థలు అన్ని ఇన్ని కావు. ఉమ్మడి కడప జిల్లా లో అన్ని స్టేషను లలో ఆగి రైలు పేదల బండిగా పిలుచుకొనే వారు . ఈ రైలు కు బదులుగా ప్రత్యామ్నాయంగా మరొక రైలును వేయాలని ఉమ్మడి కడప జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. దీని పై రైల్వే శాఖ అధికారులు ఏమాత్రం స్పందిస్తారు వేసి చూడాలి.

## డ్వాక్రా రుణాల చెల్లింపులలో గ్రూప్ సభ్యుల ఆందోళన



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుడిపల్లె సమీపం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దన్న ప్రేమమయుడు డ్వాక్రా సంఘానికి సంబంధించి సంఘం లోని సభ్యురాలు నూర్జహాన్ లోను రెండు లక్షలు, ఎస్ ఎల్ ఎఫ్ 2 లక్షలు మొత్తము నాలుగు లక్షలు రూపాయలు డబ్బులు తీసుకొని ఇంతవరకు కంతులు కూడా చెల్లించకుండా నూర్జహాన్ అనే మహిళ కనిపించకుండా వెళ్లిందని సభ్యులు పుల్లమ్మ, కనకరత్నమ్మ, భాగ్య, జయమ్మ లుశుక్రవారం నూర్జాన్ ఇంటిముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోను రుణాలు ఎస్ఎల్ఎఫ్ రుణాలు శ్రీనిధి రుణాలు 9 మంది సభ్యులు నాలుగు లక్షల రూపాయలు తీసుకెళ్లిందని వారు వాపోయారు. లోను డబ్బులు తీసుకొని ఇల్లు నిర్మించుకొని ఆ ఇంటిని ఎవరికి తెలియకుండా అమ్ముకొని వెళ్లిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి మా రుణాలు మాకు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. .

## జగన్మోహన్ రెడ్డి అవినీతి వల్లే విద్యుత్ చార్జీల భారం

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి అడ్డగోలుగా అవినీతికి పాల్పడడం వలనే విద్యుత్ చార్జిలు పెరిగాయని మీరు పెంచిన విద్యుత్ చార్జీలకు మీరే ఇవాళ ర్యాలీ చేస్తుంటే ప్రజలు నవ్విపోతున్నా రని, పెంచిన విద్యుత్ చార్జీల భారాన్ని చంద్రబాబు తగ్గించాలంటూ..ఎంపీ అవినాష్ రెడ్డి వైసిపి నాయకులు ధర్నాలు ర్యాలీలు చేయడాన్ని ఏమంటారో ప్రజలు ఆలోచన చేయాలని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు యూనిట్ విద్యుత్తు ?4.86 కి కొన్న ప్పుడు...విద్యుత్తు డిమాండు లేకపోయినా కమీషన్ల కోసం అధిక ధరలకు విద్యుత్తు కొంటున్నారు చంద్రబాబు అని ఆరోపించారు 2022-23 కాలంలో అధిక ధరలకు కొనుగోలు చేసిన విద్యుత్ చార్జీల భారాన్ని.. జనవరి నుంచి చార్జీలు పేరుతో వసూలు చేసుకోమంటూ అనుమతిస్తూ సంతకం పెట్టి దిగిపోయాడు ,5 ఏళ్లలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి...ఇప్పుడు దొంగే... దొంగా దొంగా అని మాజీ జగన్మోహన్ రెడ్డి వైసీపీ నాయ కులు అరవడం ఎంత మటుకు సబబు అని హేతువు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొజ్జ మైసూరా రెడ్డి, ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ సరిపోదా శనివారం

కడప మేజర్ న్యూస్ వారం వారం సరికొత్త సినిమాలతో ప్రేక్షకు లను అలరిస్తున్న జీ తెలుగు ఈ ఆదివారం మరో బ్లాక్బస్టర్ మూవీతో వచ్చే స్తోంది. నేచురల్ స్టార్ నాని, ప్రియాంక మోహన్ నటించిన సరిపోదా శనివారం సినిమాతో 2024 సంవత్సరానికి ఘనమైన వీడ్కోలు పలికేందుకు సిద్ధమైంది. ఫ్యామిలీ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ సరిపోదా శనివారం డిసెంబర్ 29 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో మాత్రమే టాలీవుడ్ బ్లాక్ బస్టర్ మూవీ సరిపోదా శనివారం సినిమాతో జీ తెలుగుతో కలిసి ఈ ఏడాదిని మీరూ ఘనంగా ముగించేయండన్నారు..

# ఖాజీపేట మండల బీజేపీ నూతన అధ్యక్షునిగా పోకల శ్రీకాంత్ రెడ్డి



ఖాజీపేట మేజర్ న్యూస్ ఖాజీపేట మండల భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా పోకల శ్రీకాంత్ రెడ్డిని నియమించినట్లు భాజపా జిల్లా అధ్యక్షులు శశిభూషన్ రెడ్డి ప్రకటించారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో భాజపా లోని 25 మంది క్రియాశీల సభ్యులు 27 మంది బూత్ కమిటీ సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు ముఖ్య అతిధులుగా బిజెపి కడప జిల్లా అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి, బీజేవైఎం కడప జిల్లా అధ్యక్షులు విజయ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, బీరం విద్యాసంస్థల అధినేత బీరంసుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షు రాలు లక్ష్మీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుపాటి పురం దేశ్వరి గారి ఆదేశాల మేరకు ఖాజీపేట మండలంలో మండల కమిటీని నియ మిస్తున్నమని, ఖాజీపేట మండలంలో భాజపాను పటిష్ట పరచేందుకు యువకుడు ఉత్సాహవంతులు అయిన శ్రీకాంత్ రెడ్డిని ఎన్నుకున్నమని ఆయన సారథ్యంలో మండలంలో భాజపా బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్య క్షురాలు లక్ష్మీదేవి కార్యదర్శి సుబ్బారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు అజయ్ ,పోలింగ్ ఆఫీసర్ రాజమోహన్ రెడ్డి, బిజెపి క్రియాశీల సభ్యులు బీరం లక్ష్మిరెడ్డి, జి గంగిరెడ్డి , శ్రీకాంత్ రెడ్డి పి అమరా వతి, అబ్బిరెడ్డి, జి చంద్రారెడ్డి ,శ్రీకాంత్, పద్మావతి, నాగార్జున రెడ్డి సుబ్బ రాయుడు, హరి భాస్కర్ రెడ్డి , బూత్ కమిటీలు సభ్యులు అమరావతి, అబ్బిరెడ్డి ,తిప్పారెడ్డి , గిరినాథ్ రెడ్డి , సంగటి శివశంకర్ రెడ్డి , బి తేజేశ్వర్ రెడ్డి , బి శివలక్ష్మి, జి చంద్రారెడ్డి , ఎం శివారెడ్డి, మొదలగువారు పాల్గొన్నారు.

# అక్రమంగా అండర్ గ్రౌండ్ మైనింగ్

### దొంగ పర్మిట్లు తీసుకొని యదేచ్చగా విక్రయాలు
### శిస్తు కట్టకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి
### జిల్లా మైనింగ్, విజిలెన్స్ అధికారులు పరిశీలన



వేంపల్లె మేజర్ న్యూస్: వేంపల్లి, వేముల మండలా లలో అక్రమ మైనింగ్లు ఉన్నాయని మైనింగ్ విజిలెన్స్ ఆర్ఐ రామ సుబ్రహ్మణ్యం, జిల్లా మైనింగ్ ఆర్ఐ విమలమ్మ పేర్కొన్నారు. తమకు అక్రమ ముగ్గురాయి మైనింగ్ లు ఉన్నాయని ఫిర్యాదు రావడంతో శుక్రవారం తమ సిబ్బందితో కలిసి మండ లంలోని తాళ్లపల్లె గ్రామ పొలాల్లో ఉన్న మైనింగ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తాళ్లపల్లి గ్రామ పొలాల్లో కడపకు చెందిన నియామతుల్లా అనే వ్యక్తి ఎలాంటి లీజు లేకపోయినా అక్రమ మైనింగ్ను కొనసాగిస్తున్నాడని ముచ్చు కుంట్ల. జగన్మోహన్ రెడ్డి ఫిర్యాదు చేశారన్నారు. గత 50 సంవత్సరాలు నుంచి ఫేక్ డాక్యుమెంట్లు చూపిస్తూ రెవెన్యూ, పోలీస్, కోర్టులకు డాక్యుమెంట్స్ ఇవ్వకుండా పక్కదారి పట్టిస్తూ అక్రమ మైనింగ్ చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నియామతుల్లా అక్రమంగా మైనింగ్ చేస్తుండగా 2010లో హైకోర్టులో కేసు వేసినట్లు చెప్పారు. విజిలెన్స్ అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ నోటీసులు ఇచ్చారు. అయితే విజిలెన్స్ ఏడి లేకపోవడంతో కిందిస్థాయి అధికారులు వచ్చి పరిశీలించి మరొక తేదీలో సర్వే చేస్తామని వెళ్లిపోయారని తెలిపారు. వేంపల్లి, వేముల మండలాలలో 16చోట్ల లీజు లేకున్నా..., ఉన్నట్లు రికార్డులు సృష్టించి ముగ్గురాయి మైనింగ్ నడుపుతున్నట్లు తెలుస్తోంది. వీరందరూ ఎటువంటి లీజు లేకున్నా ప్రభుత్వానికి శిస్తు కట్టకుండా గండి కొడుతున్నట్లు సమాచారం.

## వేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో నేడు జాబ్ మేళా

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారిమఠంలోని స్థానిక శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో నేడు మెగా జాబ్ మేళా ను నిర్వహించినట్లు కళాశాల కరస్పాండెంట్ యస్. కె వలి పత్రికా ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగరంలోని కొప్పర్తి ప్రాంతం వద్దగల ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ ఆల్ డిక్సన్ టెక్నాలజీస్ ఇండియా లిమిటెడ్ వారి కంపెనీ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారని కనుక మండలం లోని యువతి యువకులు ఈ మెగా జాబ్ మేళాకు హాజరై ఉద్యోగా లు పొంద గలరని వారు తెలిపారు ఈ జాబ్ మేళాకు సంబంధించినటువంటి అర్హతలు 19 సంవత్సరాల నుండి 32 సంవత్సరాల వయసు కలిగి పదవ తరగతి ఇంటర్ డిగ్రీ ఐటిఐ డిప్లమా బిటెక్ ఉత్తీర్ణత అయిన యువతి యువకులు అర్హులని వారన్నారు ఎంపికైన అభ్యర్థులకు జీతభత్యాలు 12వేల నుండి 17500 ఉంటుందని అదనంగా 1000 రూపాయలు బోనస్ మరియు ఉచిత భోజనం బస్సు సౌకర్యం కలదని కనుక ఈ జాబ్ మేలకు హాజరయ్యే అభ్యర్థులు వారి ఆధార్ కార్డు మార్క్ లిస్ట్ బ్యాంకు అకౌంట్ బుక్ జిరాక్స్ పాన్ కార్డు రెండు ఫోటోలు తమ వెంట తీసుకొని రాగలరని తెలియజేశారు మరిన్ని వివరాలకు శ్రీ వీరాంజనేయ సర్వీసెస్ 9030008941, 903008942, 9032371705 నెంబర్లను సంప్రదించగలరని తెలియజేశారు.

## ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో పేరెంట్స్ సమావేశం



వేముల మేజర్ న్యూస్: వేముల మండలంలోని స్థానిక వేముల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు శుక్రవారం ఉదయం ప్రిన్సిపల్ ఎం. రామ సుబ్బయ్య అధ్యక్షతన పేరెంట్స్ సమావేశం జరిగింది. ముందస్తు సమాచారం మేరకు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశం శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. ఈ సమావేశానికి విద్యార్థులు,తల్లి తండ్రులు హాజరయ్యారు. ఈ సమావేశంలో విద్యార్థిని విద్యార్థుల హాజరు పట్టికలను మరియు ప్రగతి పత్రాలను తల్లిదండ్రులకు సిబ్బంది అందజేశారు.విద్యార్థినీ విద్యార్థులు అర్ధ వార్షిక పరీక్షలలో సాధించిన ప్రగతిని గురించి మరియు అభ్యసన ప్రక్రియలోవెనుకబడిన విద్యార్థిని విద్యార్థుల గురించి ప్రధానంగా వారు చర్చించడం జరిగినది.ఇంటర్మీడియట్ బోర్డు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంకల్ప పథకం గురించి తల్లిదండ్రులకు సవివరంగా ప్రిన్సిపల్ తెలియజేశారు. సంకల్ప పథకం అనుసరించి మార్చి నెలలో ప్రారంభమయ్యే పబ్లిక్ పరీక్షలలో అత్యున్నత ఫలితాలను సాధించడానికి రూపొందించిన షెడ్యూల్ వివరించడం జరిగినది. రాబోయే పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించడానికి తల్లిదండ్రులు మరియు కళాశాల సిబ్బంది చేపట్టవలసిన చర్యలను గురించి, 2025 జనవరి మొదటి వారం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం గురించి వారు చర్చించారు. ఈ సమావేశంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల ప్రిన్సిపల్, బోధన బోధనేతర సిబ్బంది రవి,భాస్కర్,కిరణ్మయి, పాల్గొనడం జరిగినది.

# వివాహ వేడుకల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సీఎం



పులివెందుల, మేజర్ న్యూస్ : పులివెందుల విజయ గార్డెన్స్‌లో జరిగిన సంగీత, అహ్మద్ ల వివాహ వేడుకలకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వారి సతీమణి భారతి హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం అది పవిత్రమైనదని వధూవరులను ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు వివాహ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం 12వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలంటు కరపత్రం విడుదల



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : కడప జిల్లా 12వ మహాసభలు జనవరి 4,5 తేదీలలో కడప నగరంలో జరగనున్నాయని వీటిని జయప్రదం చేయాలని మైలవరం మండల నాయకులు కొండయ్య, దాసు, సంజీవ రాయుడు,దాసు, గొరిగేకృష్ణ, నారాయణ తెలిపారు. సిపిఎం ఆధ్వర్యంలో మైలవరం మహాసభల కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడపలో జనవరి 4,5 తేదీలలో రెండు రోజుల పాటు జరగనున్న మహాసభలలో 4వ తేదీ జీయోన్ కాలేజీ నుండి ఐటిఐ సర్కిల్ వరకు వేలాది మందితో భారీ ర్యాలి నిర్వహించి బహిరంగ సభ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నమని, అనంతరం అజ్మత్ కళ్యాణ మండపం నందు జిల్లా వ్యాప్తంగా ఎన్నుకోబడిన ప్రతినిధులతో ప్రతినిధుల సభ నిర్వహించనున్నామని వారు పేర్కొన్నారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాల కాలంలో నిర్వహించిన కార్యక్రమాలను సమీక్షించి రాబోవు మూడు సంవత్సరాల కాలంలో జిల్లా సమగ్ర అబివృద్ధి ఉక్కుఫ్యాక్టరీ సాధన, రాజోలి రిజర్వాయర్ నిర్మాణం, రైతాంగ సమస్యలను చర్చించి, చేనేత కార్మికుల సమస్యలను చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను ప్రకటించనున్నామని వారు తెలిపారు. బహిరంగ సభ ప్రతినిధుల సభలో రెండు రోజులపాటు జరగనున్న మహాసభలలో పాల్గొనడానికి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం,ఏ గఫూర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, పరిశీలకులుగా ముఖ్య ఆహ్వానితులుగా పాల్గొననున్నారని వారు తెలిపారు.

# దోమల నియంత్రణ...మనందరి భాధ్యత

## సబ్ యూనిట్ అధికారి:సిద్దయ్య



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్: పులివెందుల అర్బన్ పరిధిలోని చిన్న రంగాపురంలో ఫ్రైడే-ఫ్రైడే సందర్భంగా ఇంటింటా ఫివర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబేట్ పిచి కారి చేసి, ప్రజలకు మలేరి యా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతలు సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ కు అందజేయాలని, ప్రతి శుక్రవారం తప్పని సరిగా డ్రైడే పాటించాలని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు ఎవ్వరికైనా జ్వరం వచ్చినట్లు అయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్షలు చేయించా కోవాలని సిద్దయ్య అన్నారు. ఈ కార్యకమములో ఆరోగ్య కార్యకర్త శైలజ. ఆశా కార్యకర్త నాగేశ్వరీ పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడు.. సమాజ సేవకుడు బొల్లు సిద్దయ్య కన్నుమూత



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని జాతివర్తి పల్లె గ్రామానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయుడిగా అలుపెరగని సేవలు అందించి, సమాజానికి తన వంతు సేవ చేయాలని తపించిన మహానుభావుడు బొల్లు సిద్దయ్య బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్లలో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. సుమారు 91 సంవత్సరాల వయసులో కూడా చివరి వరకు ఆయన పదిమందికి సహాయపడాలనే మనస్తత్వంతో జీవించారు. దాదాపుగా 40 సంవత్సరాలు పాటు బద్వేలు నియోజకవర్గ పరిధిలోని పోరుమామిళ్ల, కలసపాడు, కాసినాయన బ్రహ్మంగారిమఠం, బి కోడూరు మండలాల పరిధిలో ఆయన ఉపాధ్యాయులుగా సేవలు అందించారు. బి కోడూరు మండలం అమ్మవారిపేట, జాతివర్తి పల్లె ,అక్క సిద్దు పల్లె, నాయన పల్లె, బాలయ్య పల్లె తదితర గ్రామాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి ఆ గ్రామస్తుల మన్ననలు పొందారు. బి కోడూరు మండలం అమ్మవారిపేటలో ఆయన చేసిన సేవలకు గ్రామస్తులు ఎకరం పొలాన్ని కొని ఆయనకు ఇవ్వడం విశేషం. 1991లో ఉపాధ్యాయుడుగా పదవి విరమణ చేసిన ఆయన తన సేవా వృత్తిని కొనసాగించారు. ఒకవైపు ఉపాధ్యాయులుగానే ఉంటూ మరోవైపు పది మందికి సేవ చేయడంలో ఆయన ఎప్పుడూ ముందుండేవారు. 1983 నుంచి బ్రహ్మంగారిమఠం నందు శ్రీకృష్ణదేవరాయ బలిజ కాపు తెలగ ఒంటరి అన్నదాన సంఘాన్ని స్థాపించడంలో కీలకపాత్ర పోషించారు. 1983 వ సంవత్సరం నుంచి ఆయన మరణించేవరకు ఆ సంఘానికి కార్యదర్శిగా ఉంటూ ఎంతో సేవ చేశారు. బ్రహ్మంగారిమఠంలో ఇవాళ శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ తెలగ భవన సమకూరడానికి ఆయన మూలస్తంభంలా పనిచేశారు. కలసపాడు మండలం జాతివర్తి పల్లెలో 1933 మే 15వ తేదీన ఆయన జన్మించారు. 1959 అక్టోబర్ 1న ఉపాధ్యాయ వృత్తిలో మొట్టమొదటిసారిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం 40 సంవత్సరాల పాటు ఉపాధ్యాయులుగా పనిచేసి అందరి మన్ననలు పొందారు. బొల్లు సిద్దయ్య కు ముగ్గురు కుమారులు. వారిలో ఒకరు శివరాం ప్రసాద్ హెడ్ కానిస్టేబుల్ గా, చంద్రకుమార్ ఉపాధ్యాయులుగా, చివరి కుమారుడు కవి, రచయిత, సామాజికవేత్త బొల్లురామ్మోహన్ కూడా ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. అందరి మన్ననలు పొందిన ఆయన ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందారు. ఆయన మృతికి పలువురు ఉపాధ్యాయులు రాజకీయ నాయకులు బంధు మిత్రులు సంతాపం తెలియజేశారు.

# పంట కాలువలు మరియు కుంటలను ఆక్రమించుకున్న భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి -సిపిఐ డిమాండ్



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని పంట కాలువలు, కుంటలు ఆక్రమించుకొని వెంచర్లు వేసుకొని కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న భూ బకాసురులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవ వారి బృందంతో రంగసముద్రంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ కుంటలు మరియు పంట కాలువలను భూ కబ్జాదారుల నుండి కాపాడి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని పేర్కొన్నారు. అలాగే పోరుమామిళ్ల చెరువు నుండి రంగసముద్రం చెరువుకు నీళ్లు వెళ్ళు పంట కాలువ చైతన్య స్కూలు, ఆర్టీసీ బస్టాండు, వెంకటేశ్వర స్కూలు వెనుక భాగము ఆక్రమణలు తొలగించి కాలువను రంగసముద్రం చెరువు కాలువకు కలపాలని, మలకత్తువ నుండి బెల్లగోడు కాలువ లో పూడిక తీసి రంగసముద్రం చెరువుకు నీళ్లు చేర్చి త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని తెలిపారు. రంగసముద్రం పంచాయతీ లోని చెరువు పోరంబోకు 226 సర్వేనెంబర్ లో ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అలాగే నీలాయికుంటా, పెద్దనరవ కుంట, కమలమ్మ ఇంటి వద్ద ఉన్న కుంటలను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అలాగే నర్సింగ్ పల్లె పోవు దారిలో కాలువ పోరంపాకు భూమి, రంగసముద్రం పోవు దారి నుండి నర్సింగ్ పల్లె పొలాల వెంబడి వెళ్ళు గుర్రాల బాటను పునరుద్ధరించి రైతులకు పొలాలకు వెళ్లేందుకు రాస్తాను ఏర్పాటు చేయాలని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో రిలే దీక్షలు చేపట్టి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సనమాల చెన్నయ్య, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలి



వేంపల్లి మేజర్‌న్యూస్: పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారత్ కమ్యూనిస్టు పార్టీ ,ఆమ్ ఆద్మీ పార్టీ ,అంబేద్కర్ సేవా సమితి, ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు అనంతరం .ఆయన విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేసి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలని భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని నినాదాలు చేశారు, అమిత్ షా వెంటనే తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని భారత ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను తలచుకుంటే ఏమొస్తుంది భగవంతుని తలుచుకో అంటూ కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానించడం తగదని వారు అన్నారు.వెంటనే అమిత్ షా భారతజాతికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. అమిత్ షా మంత్రి కావడానికి కూడా రాజ్యాంగం ఇచ్చిన సెలవేనని రాజ్యాంగం లేకుంటే నువ్వు సాధారణ వ్యక్తిగా ఉండేవా నివని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పులివెందుల ఏరియా సహాయ కార్యదర్శి కొత్త కాల్వ బ్రహ్మం, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డి నేటర్ రహంతుల్లా, సిపిఐ వేముల మండల కార్యదర్శి చాంద్బాషా, వేంపల్లి అంబేద్కర్ సేవాసమితి చైర్మన్ బిందెల రామాంజనేయులు, వైస్ చైర్మన్ ఇల్లూరు పుల్లయ్య, స్వామి దాసు, చిట్టి స్వామి, జోసెఫ్, చెన్నారాయుడు తదితరులు పాల్గొన్నారు

# కడప ఉక్కుపై పాలకులు మౌనం వీడాలి

## ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్

జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ :కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై ప్రజాప్రతినిధులు మౌనం వీడి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాల జయవర్ధన్, అఖిల భారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర కార్యదర్శి హిమబిందు, సుబ్బమ్మలు డిమాండ్ చేశారు. శుక్రవారం కన్యాతీర్థం వద్ద గల స్టీల్ ప్లాంట్ శిలాఫలకం వద్ద అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలో ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర విభజన సందర్భముగా పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన విభజన హామీలను మాత్రం అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న కూడా రాష్ట్ర ప్రయోజనాలకోసం ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోవడం దారుణమన్నారు. రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి కొలమానకంగా ఉన్న కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై ఈ ప్రాంత వాసులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వారు తెలిపారు. ఒకవైపు చదువుకున్న యువకులు కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అయితే ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని వారు తెలిపారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే ప్రత్యేక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి దొరికే అవకాశం ఉందన్నారు.రాయలసీమ ప్రాంతం పారిశ్రామిక అభివృద్ధి చెందాలన్నా, యువతకు ఉపాధి




కావాలన్న కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటే ఏకైక మార్గం అని వారు అన్నారు. అలాంటి కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం దారుణమన్నారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన నాయకులు ఎన్నికల అనంతరం కడప ఉక్కు పై స్పందించకపోవడం దారుణమన్నారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి కడప ఉక్కు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తీసుకురావాలన్నారు.లేనిపక్షంలో అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు అరుణ కుమారి, వసంత్, సుందరయ్య, లక్ష్మీనారాయణ, చరణ్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిలా నగరాన్ని దర్శించిన విశాఖ యువత




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఒంటిమిట్టలోని ఏకశిలా నగర మైన శ్రీ కోదండ రామాలయంను దర్శించుకోవడం సంతోష దాయకం అని జిల్లా బి. సి కార్పొరేషన్ సంచాలకులు బ్రహ్మయ్య అన్నారు, నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్ జిల్లా ఎక్స్చేంజ్ ప్రోగ్రాంలో భాగంగా ఈరోజు కడప జిల్లాలోని ప్రముఖమైన క్షేత్రాలను దర్శించడం జరిగింది అందు లో భాగంగా రాష్ట్రానికే తలమానికమైన ఒంటి మిట్ట కోదండ రామ ఆలయా న్ని దర్శించడం అదృష్టమని తెలిపారు. అలనాటి మట్టి రాజుల కోటైన సిద్దవటం కోటను యువత సందర్శించారు. వీటి నుంచి ఎన్నో చారిత్రక విషయా లను నేర్చుకున్నామని యువత తెలియజేశారు.రాబోయే కాలంలో అనేకమం దికి జిల్లా చరిత్ర ను వివరించవలసిన బాధ్యత మాపై ఉందని నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధి కారి మణికంఠ వివరించారు. కడప నగరం పారిశ్రామిక ప్రాంతంలో గల షిరిడి సాయిఎలక్ట్రికల్స్ ఇండస్ట్రీ కారాగారాన్ని సందర్శించారు. కరెంటు ఉత్పత్తు లకు అందిస్తున్న ఎలక్ట్రిక్ వస్తువులను తయారు చేసే విధానం పై అవగా హన కల్పించారు. కార్యక్రమంలో ఎన్వైకే వాలంటీర్లు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

## ప్రైవేటుకు దీటుగా సర్కారు బడులు - టిడిపి నాయకులు అరవ శ్రీనివాసుల రెడ్డి

అట్లూరు, మేజర్‌న్యూస్: ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర విద్య, ఐటి శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో పాఠశాల విద్యలో సమూలంగా ప్రక్షాళన చేసే దిశగా చర్యలను ప్రారంభించడం అభినందనీయమని ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ టిడిపి నాయకులు అరవ శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆరు నెలల్లోనే విద్య వ్యవస్థపై తన మార్కు పాలనతో దేశమే ఏపీ వైపు చూసే విధంగా చేస్తున్నారని ఆరు నెలల్లోనే ఆయన పనితీరుపై రాష్ట్ర ప్రజలు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు మెగా డీఎస్సీ పై మొదటి సంతకంతో 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేసే ప్రక్రియను మొదలు కొని ఇంటర్ విద్యార్థులకు కూడా కాలేజీలలో మధ్యాహ్నం భోజనం పెట్టడం ఉచితంగా పుస్తకాలు బ్యాగులను అందజేయడం రాజకీయ నాయకులు చిత్రాలు లేకుండా అకాడమిక్ క్యాలెండర్‌ను రూపొందించారని అలాగే కాలేజీలలో విద్యార్థులు చదువులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ తో ఇబ్బంది పడుతున్నారని తెలిసి పథకాన్ని పునరుద్ధరణ చేసి పాత విధానం ద్వారా కాలేజీలకే ఫీజు రీయింబర్స్మెంట్ ను ఇవ్వడం ద్వారా తల్లిదండ్రులపై ఏమాత్రం భారం పడకుండా రాష్ట్రంలో విద్యార్థులు చదువుతున్నారని రాష్ట్రంలో 40 వేల పాఠశాల యాజమాన్య కమిటీలకు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడం అలాగే పాఠ్యాంశాలలో మహిళలను గౌరవించే విధంగా మార్పులను చేపట్టడం ఎన్టీఆర్ విద్యోన్నతి పథకాన్ని పునరుద్ధరించడం గత



ప్రభుత్వంలో బకాయిలు పెట్టిన డైట్, కాస్మోటిక్ చార్జీలను, ఫ్రీ మెట్రిక్ పోస్టుమట్రిక్ స్కాలర్షిప్ లను విడుదల చేశారని సీబీఎస్ఈ బోర్డు పరీక్షలకు పిల్లలు సన్నద్ధంగా లేకపోవడంతో ఎస్ఎస్సి బోర్డు ద్వారానే పరీక్షలను నిర్వహించటం విద్యార్థులకు పాఠాలను చెప్పాల్సిన టీచర్ల కు గత ప్రభుత్వంలో బాత్రూం ఫోటోలు తీసి అప్లోడ్ చేసే విధానానికి స్వస్తి చెప్పడం జరిగిందని విద్యాలయాలలో విద్యా కమిటీలలో రాజకీయ జోక్యాన్ని నిషేధించేలా జీవోని ఇవ్వడం రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో 18 సంవత్సరాల్లోపు పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలను నిర్వహించటం దేశ చరిత్రలో ఎక్కడలేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేయడంతో దాదాపు రాష్ట్రంలో 44వేల ప్రభుత్వ పాఠశాలలలో కోటి 20 లక్షల మంది పాల్గొన్నారని దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో జరగనటువంటి వినూత్న మైనటువంటి కార్యక్రమాలను రాష్ట్ర విద్యా వ్యవస్థలో అమలు చేస్తున్నటువంటి నారా లోకేష్ పై ప్రజలు పెట్టుకున్నటువంటి నమ్మకాన్ని దాన్ని రెట్టింపు చేసుకునే విధంగా ముందుకు వెళుతున్నారన్నారు రాష్ట్ర ప్రజలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు కూడా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను అభినందిస్తున్నారని టిడిపి నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు

# ప్రత్యక్ష పరిశీలనతో ఆచరణాత్మక జ్ఞానం

## వైస్ ఛాన్సిలర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ప్రత్యక్ష అనుభవం ద్వారా ఆచరణాత్మక జ్ఞానాన్ని పొందడాని పరిశ్రమల సందర్శన ఉపయుక్తమవు తుం దని యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి అన్నారు. ఎంబీఏ విద్యార్థులు "ఇండస్ట్రియల్ విజిట్" కార్యక్రమాన్ని విశ్వ విద్యా లయ ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనేజ్మెంట్ నిర్వహణతో పాటు కమ్యూని కేషన్స్ స్కిల్స్ ఉన్నవారు దేశ విదేశాల్లో రాణిస్తారని ఆ దిశగా తయారు కావాలన్నారు. పరిశ్రమలను ప్రత్యక్ష పరిశీలన చేయడం ద్వారా వాస్తవ స్థితిగతులు జ్ఞానం వృద్ధి చెందుతుందన్నారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రఘునాథ రెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా సమగ్ర జ్ఞానాన్ని పొందుతారన్నారు. వై వి యు స్కూల్ ఆఫ్ కామర్స్ ల్యాండ్ బిజినెస్ మేనేజ్మెంట్ డీన్ ప్రొఫెసర్ వై. సుబ్బరాయుడు మాట్లాడుతూ విద్యార్థులు పరిశ్రమల సందర్శన లో క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ పి సరిత మాట్లాడుతూ తరగతి గదిలో బోధనకు తోడు పరిశ్రమలను ప్రత్యక్ష పరిశీలన ద్వారా సంపూర్ణ అవగాహన కలుగుతుందన్నారు. పరిశ్రమల్లో ఉత్పత్తి, మార్కెటింగ్, మానవ వనరులు, ఫైనాన్స్, పరిశోధనా అభివృద్ధి, డాక్యు మెంటేషన్ వంటివి విద్యార్థులు నేరుగా తెలుసుకుంటారు అన్నారు. అనంతరం కొప్పర్తిలోని ట్రయోవిజన్ ప్రైవేట్ లిమిటెడ్ విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ బిఓఎస్ చైర్మన్ డాక్టర్ గంగయ్య, అకడమిక్ కన్సల్టెంట్లు టి.అనిల్ దేవకుమార్, వెంకట రమణయ్య, పి.రాజశేఖర్, పి.సుధీర్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నార

# షెడ్యూల్ కులాల గణనను స్వాగతిస్తున్నార్ : మేకల ఆంజనేయులు

జమ్మలమడుగు మేజర్ న్యూస్ : ఆగష్టు ఒకటవ తేదీన షెడ్యూల్ కులాల వర్గీకరణ విషయంలో భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా యస్సి కులగణన ప్రక్రియ మొదలు పెట్టిన యన్.డి.ఏ కూటమి ప్రభు త్వ నిర్ణయాన్ని స్వాగతిస్తు ఈ సందర్బంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కీ మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీ మాజీ బిజెపి యస్సి మోర్చా రాష్ట్ర మీడియా కన్వినర్ మేకల ఆంజ నేయులు ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లా డుతూ యస్సి కులగణనపై సోషల్ ఆడిట్ జరుగుతున్న నేపథ్యంలో జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని బిసి కాలనీ(మస్టర్ పాయింట్) యస్సి కులాల జాబితాను పరిశీలించడం జరిగిందని అందులో దాదాపు 22 మాదిగల కులం పొరపాటున మాలఅని, కొన్ని పేర్లు కూడా నమోదు చేయాలని, విద్యార్హతలు, పుట్టినరోజు లాంటి పొరపాట్లు ఉన్నాయని తక్షణమే వాటిని సవరిం చాలని జమ్మలమడుగు



మున్సిపల్ కమీషనర్ వెంకటరెడ్డికీ వినతిపత్రం సమర్పించారు స్పందించిన మునిసిపల్ కమీషనర్ సమస్యను పరిష్కారిస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కారపాకుల రాజ శేఖర్, భాస్కర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్‌కు వైవియు నివాళి

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఆదర్శమూర్తి దేశం గర్వించదగ్గ ఆర్థిక సంస్కరణల రూపి శిల్పి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు యోగి వేమన విశ్వ విద్యాలయం నివాళులర్పించింది. విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని పరిపాలన భవనంలో ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి , ప్రధాన ఆచార్యులు ఎస్ రఘునాథరెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు , పుష్పాలు వేసి ఆత్మకు శాంతిగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సంద ర్భంగా ఆచార్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారతదేశం ఒక ఆదర్శ మూర్తిని కోల్పోయిందని ఆయన లోటు తీరనిది అన్నారు. ప్రిన్సిపల్ రఘునాథరెడ్డి మాట్లా డుతూ ప్రొఫెసర్‌గా, యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ చైర్మన్ గా విద్యా రంగానికి విస్తృత సేవలు అందించారని, విస్తృత సంస్కరణలు తీసుకువచ్చి భారతావని నిత్యం గుర్తుంచుకునే వ్యక్తిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య ఏజీ దాము మాట్లాడుతూ మౌనంగా గొప్ప స్థాయికి ఎదిగిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అన్నారు. ఎకనామిక్స్ ప్రొఫెసర్ అనిత, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ సరిత డాక్టర్ సరిత అన్నారు. అధ్యాపకులు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, స్కాలర్లు పాల్గొన్నారు.